విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 04 ఏప్రిల్ 2025   8 పేజీలు

గృహ నిర్మాణాలకు అదనపు సాయం

- ఆర్థిక సాయం అందించేందుకు అందుబాటులో ఆప్షన్
- స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి స్థాయి ఆశాజనకంగా లేదు
- కలెక్టరు పి.ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఇళ్ల నిర్మాణం కోసం అదనపు ఆర్థిక సహాయం విడుదల చేసిన లబ్ధిదారులచే మే నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా పర్యవేక్షణ బాధ్యత అధికారులు, సిబ్బంది వహించాల్సి ఉంటుందని కలెక్టర్ పి. ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి మండల, డివిజన్, నియోజక వర్గాల అధికారులు, ప్రత్యేక అధికారులతో హౌసింగ్ ఇన్చార్జి పిడి ఎస్.భాస్కర్ రెడ్డితో కలిసి గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మే 31 నాటికి జిల్లాలో 10,794 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి, ప్రారంభించేలా తూర్పు గోదావరి జిల్లాకు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటి వరకు 4,929 (46%) లక్ష్యాలను సాధించినట్టు తెలిపారు. ఇంకా 5,865 ఇళ్లను పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరికం లేని సమాజస్థాపన ధ్యేయంగా చర్యలు తీసుకుంటు న్నట్టు కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. సొంత ఇంటి నిర్మాణం ద్వారా 50 శాతం పేదరికం జయించినట్లే అని పేర్కొన్నారు. మార్చి 31 వరకు ఇచ్చిన గడువు ముగిసిన, లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం ముందుకు రావడం తో ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అదనపు ఆర్థిక సహాయం విడుదల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్సైట్ లో అవకాశం ఉందని కలెక్టర్ తెలియ చేశారు. అదనపు ఆర్థిక సహాయం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు పై మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. గృహ నిర్మాణ లక్ష్యాలను సాధించని సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్, హౌసింగ్ డిఈ, ఏఈ, ఎంపిడివోలు ఆ మేరకు జవాబుదారీతనం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఇంటి నిర్మాణం కోసం 5330 మంది లబ్ధిదారులు అంగీకారం తెలియ చెయ్యగా, వారిలో 3378 మందికి రూ.7 కోట్ల 64 లక్షలు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. స్టేజ్ కన్వర్షన్ ▶మిగతా 2లో..

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -కాళ్ల: స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం లక్ష్యంగా ఆవిర్భవించిన భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వం మతతత్వ పాలన కారణంగా ప్రమాదంలో వుందని, బీజేపీ పాలనలో లౌకికవాదం, మానవ హక్కులకు ప్రమాదం ఏర్పడిందని, రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చడానికి, ప్రజాస్వామ్య మనుగడకు, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రియల్ 14 ▶మిగతా 2లో..

నకిలీ పోలీసుల ముఠా గుట్టురట్టు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జాతీయ రహదారిలో టీ కొట్టు నడుపుకుంటున్న చిరు వ్యాపారి వద్దకు వెళ్లి పోలీసులు అని చెప్పి సొమ్ములు వసూలు చేసేందుకు ప్రయత్నించిన నలుగురు నకిలీ పోలీసుల ముఠాను ద్వారకాతిరుమల పోలీసులు రట్టు చేశారు. ఈ మేరకు ఆ నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఏపీ పోలీస్ లోగోతో ఉన్న ఖాకీ దుస్తులు, పోలీస్ యూనిఫాం, నలుపు రంగు

బకిల్, పోలీస్ బెల్ట్, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, భీమడోలు సిఐ యుజె విల్సన్, ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్‌లతో కలిసి ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు వివరాలు వెల్లడించారు. భీమడోలు మండలం పూళ్ల గ్రామానికి చెందిన బుంగా ప్రశాంత్ కుమార్, ▶మిగతా 2లో..

నిర్మాణదశకే అంకితమైన నూతన భవనం

- వచ్చే విద్యాసంవత్సరం నాటికైనా ప్రారంభమయ్యేనా ?
- డివైఈవో ఆదేశాలు బేఖాతరు
- మందు బాబులకు అడ్డాగా నూతన తరగతి గదులు

విశాలాంధ్ర - రాజానగరం : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండాలనే సంకల్పంతో నాడు నేడులో భాగంగా విద్యార్థులకు ఉన్నత భవనాలను నిర్మించి విద్యనందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా వివిధ నిధులు కేటాయిస్తున్నది. రాజానగరంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణం పనులను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఆశయాలను సదరు కాంట్రాక్టర్లు తుంగలో తొక్కుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో అదనపు తరగతి గదుల భవనాన్ని నాబార్డు నిధుల ద్వారా రూ.96.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించేందుకు 28 ఆగస్టు 2020 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం భవన నిర్మాణ పనులు ప్రారంభించి సుమారు ఐదేళ్లు గడుస్తున్నప్పటికీ ఎక్కడి పనులు అక్కడే నిలిచాయి. నాబార్డు నిధులతో భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ పనులు చేపట్టగా, నాడు నేడు ఫేజ్ 2 నిధులతో మొదటి అంతస్తు పనులు చేపట్టారు. సుమారు సంవత్సర కాలం నాటికి దాదాపు ఎనభై శాతం పనులు పూర్తి చేసినప్పటికీ మిగతా ▶మిగతా 2లో

రైతుల అభివృద్ధే ధ్యేయం

- వ్యవసాయ వ్యర్థాలతో ప్రతి నియోజకవర్గంలోనూ బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు
- రైతుల సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం 'ఫోన్ ఇన్'
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: కనీస మద్దతు ధర కోరుకునే స్థాయి నుండి తాను పండించిన పంటకు ధరను డిమాండ్ చేసే స్థాయికి జిల్లాలోని ప్రతీ రైతును తీసుకువెళ్లేలా వ్యవసాయాధికారులందరూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు.స్థానిక గోదావరి సమావేశపు హాలులో జిల్లాలో వ్యవసాయ, అనుబందరంగాలలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు తీసుకోవలసిన చర్యలపై వ్యవసాయాధికారులు, రైతులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఆహారాన్ని అందించే రైతే రాజని, అటువంటి రైతుని ఒక పారిశ్రామివేత్తగా తీర్చిదిద్ది తాను పండించిన పంటకు ధరను డిమాండ్ చేసి, మార్కెట్‌ను శాసించే స్థాయికి ప్రతీ రైతును తీసుకువెళ్లే ధ్యేయంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదన్నారు. జిల్లాలో భూసారం అన్ని రకాల పంటలకు ఎంతో అనుకూలమైనదని, ఈ భూములలో నాణ్యమైన ఉత్పత్తులు పండుతాయన్నారు. ఏడాదికి మూడు పంటలు వేసేవిధంగా, సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచేలా రైతులను సమాయత్తం చేస్తామన్నారు. సాగులో డ్రోన్లతో పాటు యాంత్రీకరణను ప్రోత్సహించడం, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన, రైతులు తాము పండించిన పంటలకు కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు, రైతులకు ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూత, రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, వ్యవసాయ వ్యర్థాలతో బయో గ్యాస్ యూనిట్ల ఏర్పాటు, మార్కెటింగ్ సౌకర్యాలు, ▶మిగతా 2లో..

శ్రీనిధి సొమ్ము మరొక ఖాతాకు బదిలీ

- మంజూరై 3 నెలలైనా సభ్యులకు అందని సొమ్ము
- వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పరిష్కారం కాని సమస్య
- గ్రూపు సభ్యుల ఆవేదన

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : డ్వాక్రా మహిళలకు ఇచ్చే శ్రీనిధి సొమ్ములు ఒక గ్రూపునకు మంజూరైతే వెలుగు సిబ్బంది నిర్లక్ష్యం వలన మరొక వ్యక్తి ఖాతాలో జమ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రూపు సభ్యులు వెలుగు సిబ్బందిని

నిలదీయగా వాయిదాల మీద వాయిదాలు పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జీలుగుమిల్లికి చెందిన ఆశాజ్యోతి ▶మిగతా 2లో..

విలేకరిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

ముదినేపల్లి ప్రెస్‌క్లబ్ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - ముదినేపల్లి : కైకలూరుకు చెందిన న్యూస్ రైట్ దినపత్రిక ఎడిటర్ కూరేళ్ళ కిశోర్ పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు

చేయాలంటూ ముదినేపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరుజిల్లా ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు వి.విజయకుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ మార్చి 27న మీడియా కవరేజ్ కోసం భుజబలపట్నం వెళ్ళిన న్యూస్ రైట్ ఎడిటర్ కూరెళ్ల కిషోర్ పై నాయకులు మూకుమ్మడిగా దాడికి పాల్పడి విచక్షణ రహితంగా గాయపరిచిన నాయకులపై కేసు నమోదు చేసి బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరులపై దాడులకు పాల్పడకుండా వారికి భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలుపరచాలని కోరారు. పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయంలో డీటీ పవన్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. చంద్రశేఖర్, పరిసే నందేశ్వరరావు, భుజంగం, ఎన్. శివ, వీర్రాజు, బొర్రా శివరాజు, బొర్రా శ్రీనివాసరావు, టి. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - ముదినేపల్లి : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన కూడళ్ళ, సెంటర్లలో

చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావా లని ఎంపీడీవో వై.రామకృష్ణ , సర్పంచ్ అల్లు సుశీల అన్నారు. పెయ్యేరు ఆటోనగర్‌లో గ్రామపంచాయితీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు డి. శేషు బాబు, జె.బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చలివేంద్రాల నిర్వహణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జి. రమేష్, వైస్ సర్పంచ్ దివి సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్ కోర్సులో యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్. ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద "ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్" కోర్సు లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఈనెల 11 చివరి తేదీ అన్నారు. వివరాలకు:9493482414. నెంబర్లను సంప్రదించగలరని ఉగాది రవి తెలియజేసారు.

బదిలీ (1వ పేజీ తరువాయి)

గ్రూపు సభ్యులు మానూరు శారద, దేవుడు శివ నాగేశ్వరి, కొండపర్వ మంగ ఆరోపిస్తున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జనవరి 31వ తేదీన ఈ గ్రూపునకు శ్రీనిధి సొమ్ములు మంజూరయ్యాయి. మూడు రోజులైనా తమ ఖాతాలో పడలేదని దర్భగూడెం బ్యాంకుకు వెళ్లి చూడగా ఆ 3 లక్షలు జంగారెడ్డిగూడెం మండలం మంగిశెట్టి గూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఖాతాలో జమ అయ్యాయని బ్యాంకు సిబ్బంది తెలిపారు. ఇది ఏమిటని వెలుగు సిబ్బంది నిలదీయగా పొరపాటున అలా జరిగింది అతని వద్ద నుండి రికవరీ చేసి మీకు ఇస్తామని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యక్తి దగ్గరికి వెలుగు సిబ్బంది అడిగి వస్తున్నారు తప్ప వసూలు అవడం లేదు .దీనితో వెలుగు సిబ్బంది ఫిబ్రవరి 12వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శ్రీనిధి సొమ్ములు మంజూరై నాలుగు నెలలైనా తమకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెలుగు సిబ్బందిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

గుట్టురట్టు (1వ పేజీ తరువాయి)

పెరికే సురేంద్ర కుమార్, కోరపాటి రోహిత్, ఉంగుటూరు గ్రామానికి చెందిన గొల్ల సురేష్ కుమార్ లు చెడు వ్యసనాలకు బానిసై అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు సిద్ధమ య్యారు. ఇందులో భాగంగానే ఈ నెల ఒకటో తేదీన లక్ష్మీ నగర్ జాతీయ రహదారి పక్కనే బడ్డీ కొట్టు నడుపుతున్న లక్ష్మీ అనే మహిళ వద్దకు వెళ్లి తాము పోలీసులమని చెప్పి రాత్రిపూట దుకాణం ఎందుకు నిర్వహిస్తున్నావని ప్రశ్నించారు. రాత్రిపూట దుకాణం నిర్వహిస్తున్నందుకు 1000 రూపాయలు చెల్లించాలని లేదంటే కేసు పెట్టి జైల్లో వేస్తామని బెదిరింపులకు గురి చేయ దంతో లక్ష్మి ఆ నలుగురికి వెయ్యి రూపా యలు అందించింది. దీంతో సమీపంలో ఉన్న వ్యక్తులతో పాటు హైవే పెట్రోలింగ్ అదే సమయానికి అక్కడికి చేరుకోవడంతో దీన్ని గమనించిన ముద్దా యిలు కారులో పరారయ్యారు. దీంతో వీరందరిపై ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సీఐ విల్సన్, ద్వారకా తిరుమల ఎస్సై సుధీర్ బృందంగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి గురువారం భీమడోలు జంక్షన్ వద్ద వారిని అరెస్టు చేశారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను అరెస్టు చేసిన భీమడోలు, ద్వారకాతిరుమల పోలీసు సిబ్బంది శ్రీనివాస్, బాజీ, వెంకటేశ్వరరావు, ప్రకాష్ బాబులను ఏఎస్పి సూర్యచంద్రరావు అభినందించారు.

పరిరక్షించుకోవాలి (1వ పేజీ తరువాయి)

అంబేద్కర్ జయంతి వరకు రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం కాళ్ల మండలంలో రాజ్యాంగ పరిరక్షణ ప్రచారజాతాను సీపీఐ నిర్వహించింది. ఈ సందర్భంగా పలు కూడళ్లలో కోనాల భీమారావు మాట్లాడుతూ గత పదకొండేళ్లుగా దేశంలో మోడీ పాలనలో ప్రజాస్వామ్యం మంటకలిసిపోతున్న దన్నారు. మోదీ పరివారం రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, లౌకిక వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని, రాజ్యాంగం అమలు ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిభాషా సూత్రం పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దుతున్నారని, మరో పక్క ప్రాంతాల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని కోనాల విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేస్తూ కార్పొరేట్ వర్గాలకు మేలు చేస్తున్నారని, మణిపూర్‌లో గృహ దహనాలు, హత్యలు, మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తున్న అమానవీయ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ ఆశయాలను తుంగలోకి తొక్కుతున్నారని, స్వాతంత్ర్య ఉద్యమంతో ఏ సంబంధంలేని నేటి పాలకులు రాజ్యాంగాన్ని తిరగ రాయడానికి కుట్రలు పన్నుతున్నారని, రాజ్యాంగ వ్యవస్థలను కూల్చుతున్నారని అన్నారు. ఏప్రియల్ 14 వరకు సిపిఐ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ ప్రచార కార్యక్రమాల్లో ప్రజలు భాగం పంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమరాని శ్రీనివాస్, ఉండి వీరభద్రరావు, బద్దా రమేష్, యర్రంశెట్టి రాజేశ్వరావు, నేర్లగంటి దుర్గయ్య, ఒంటెద్దు వెంకన్న, వీరవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయం (1వ పేజీ తరువాయి)

విధానంలో క్షేత్ర స్థాయి ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ఎంపిడివోలు వ్యక్తిగత బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. అనపర్తి, నల్లజెర్ల, కొవ్వూరు, చాగల్లు , రాజమండ్రి అర్బన్, కొవ్వూరు అర్బన్ పరిధిలో అదనపు ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారని, ఆమేరకు స్టేజి కన్వర్షన్ విధానంలో మెరుగైన పని తీరు ఉండాలన్నారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ ఎన్. భాస్కర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఎన్వీవీఎస్ మూర్తి, హౌసింగ్ ఐటి పర్సన్ టి. విద్యా సాగర్ పాల్గొన్నారు.

ధ్యేయం (1వ పేజీ తరువాయి)

తదితర అంశాలను ప్రతీ రైతుకు తెలియజేసేందుకు గ్రామ, మండల స్థాయిలోని వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గుర్తింపు కార్యక్రమం, రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వ్యవసాయాధికారులు, వ్యవసాయ శాస్త్రజ్ఞులతో ప్రతీ శుక్రవారం 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషాను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, మార్కెఫెడ్, ఏపి సీడ్స్,ఏ పి ఆగ్రోస్ జిల్లా మేనేజర్లు గుప్త, అనిత,హరీష్ రాజ్,వ్యవసాయ శాఖ శాస్త్రజ్ఞులు, అసిస్టెంట్ డైరెక్టలు,మండల వ్యవసాయాధికారులు,రైతులు,ప్రభుతులు పాల్గొన్నారు.

మద్యం సేవించి బైక్ నడిపిన వ్యక్తికి జరిమానా

విశాలాంధ్ర -ఉండి : ఉండి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి బైక్ నడుపుతున్న ఒక వ్యక్తికి భీమవరం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రూ 10,000 జరిమానా విధించినట్లు స్థానిక ఎస్సై మహమ్మద్ నసురుల్లా తెలిపారు. గురువారం స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఒక వ్యక్తి మద్యం సేవించి పట్టుబడ్డాడు. ఆ వ్యక్తిని మేజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా 10 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా నసురుల్లా మాట్లాడుతూ ఎవరూ మద్యానికి బానిస కావొద్దు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మద్యానికి దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి అని పిలుపునిచ్చారు. మద్యం వల్ల ఇల్లు ఒళ్ళు గుల్ల అవుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గర్భిణీ ప్రభుత్వాసుపత్రిలో పురుడుపోసుకోవాలి

వైద్యాధికారి డా॥ కిరణ్మయి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి గురువారం అన్నారు. గణపవరం మండలం సరిపల్లె

గ్రామంలో ఉన్న ఆరోగ్య సబ్ సెంటర్‌లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌గా పనిచేస్తున్న భూపతి మానికకు గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో సిబ్బందిచే ఘనంగా శ్రీమంతం చేశారు. ఆమె గత మూడు సంవత్సరములుగా సరిపెల్లె గ్రామంలో ఉద్యోగం చేస్తున్నారు. మొదటి గర్భిణీ కావడం వలన ఏడవ నెలలో శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు,పబ్లిక్ హెల్త్ నర్స్ సి హెచ్ వి సత్యవతి ,హెల్త్ విజిటర్ సిహెచ్ పద్మజ, స్టాఫ్ నర్స్ శిరోమణి,సున్న పాప, ఆశ జ్యోతి, దివ్య భారతి, కమల, రూత్ కుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర - నిడమర్రు: పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని అటువంటి పల్లెల ప్రగతికి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఉంగుటూరు

నియోజకవర్గ శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం నిడమర్రు మండలంలోని పలు గ్రామాల్లో ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. నిడమర్రు గ్రామంలో ఎంజీఎన్ ఆర్ ఈజీఎస్ నిధులు రూ.44 లక్షల వ్యయంతో నిర్మించిన సి.సి రోడ్లను స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అంతా విధ్వంసమే కనిపించిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీవో విజయ కుమారి, మండల అధికారులు, జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

భవనం (1వ పేజీ తరువాయి)

పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఐదేళ్లుగా భవన నిర్మాణ పనులు కొనసాగడంతో ఇప్పటికే పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. మొన్నటి వరకు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా పల్లకడియం స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా సేవలందించేందుకు తరలివెళ్లిన అప్పటి ప్రధానోపాధ్యాయులు నూతన భవన నిర్మాణ అంశంలో మనకెందుకు అని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే వారని దీన్ని అలుసుగా తీసుకున్న సదరు కాంట్రాక్టర్ల జాప్యం వహించేవారని విమర్శలు వెల్లువెత్తాయి. జాతీయ రహదారినీ,ఎడిబి రోడ్లను అనుసంధానం చేసే స్థలంలో హై స్కూల్ ఉండడం,నిర్మాణ దశలో నిర్మానుష్యంగా ఉండడం,ఇదే అదునుగా భావించిన కొందరు మందు బాబులకు నూతన భవనం అడ్డగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. రాజమహేంద్ర వరం ఉప విద్యాశాఖ అధికారి ఈవివిఎన్ఎస్ఎస్. బిఎల్. నారాయణ రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గత ఏడాది మార్చి నెల5వ తేదీన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దీనిలో భాగంగా హై స్కూల్ అవరణలో నిర్మిస్తున్న అదనపు తరగతులు నూతన భవనాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది మార్చి 18న జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు నాటికి నూతన భవనాన్ని సిద్ధం చేయాలని సంబంధిత మండల అధికారులు,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. డివైఈవో వచ్చి ఏడాది కాలం గడిచినప్పటికీ పనులు గుర్తు వచ్చినప్పుడు చేయడం, పైగా కూలీలు రావడం లేదనే సాకులు అధికారులు చెబుతున్నారన్న మాటలు వినిపిస్తున్నాయంటూ స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులే చెవులు కొరుక్కుంటున్నారు. ఐదేళ్లయినా నూతన భవనం నిర్మాణదశకే అంకితమైందని,వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా నూతన తరగతి గదులు ప్రారంభమవుతాయా అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశతో ఎదురు చూస్తున్నారు. పదో తరగతి పరీక్షలు ముగిసిన తర్వాతనైనా నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలనే జిల్లా అధికారులు ఆదేశాలు అమలు చేస్తారో లేదో వేచి చూడాలి.

రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం : ఎమ్మెల్యే బడేటి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం ఇస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. అభివృద్ధికి బాటలు వేసేక్రమంలో రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏలూరులో

శాంతినగర్ నుండి సెయింట్ ఆన్స్ కాలెజి వరకూ 22, 23, 24 డివిజన్ల పరిధిలో రూ.4 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాడై పోయిన రహదారుల పునర్నిర్మాణంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనికి అవసరమైన కోట్లాది రూపాయల నిధులను విడుదల చేయడంతో రహదారుల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయగలిగామన్నారు. ప్రజలు కూడా నూతన రహదారుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. నగర మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజా సమస్య లపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. తొలుత ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ పెదబాబులకు ఆత్మీయ స్వాగతం లభించింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, నాయకులు వందనాల శ్రీనివాస్, ఆర్నేపల్లి తిరుపతి, గూడవల్లి వాసు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, కేతినేడి భాస్కరరావు, అట్లూరి రామకృష్ణ, అన్నపనేని రవికుమార్, కడియాల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయం సాధ్యం

విశాలాంధ్ర - కలిదిండి: ప్రణాళికతో చదివితే విజయం సాధించవచ్చునని హెచ్ఎం ఎ.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్ ఇండియా గేట్ లో 9వ ర్యాంకు సాధించిన చిలుకూరు సాయిచరణ్‌కు గ్రామస్తుల అభినందన సభలో ఆయన



మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చు అన్నారు. ఇంజనీరింగ్ చదివి మొదటి ప్రయత్నంలోనే గేట్‌లో 9వ ర్యాంకు సాధించి గ్రామస్తుల మన్ననలు పొందడం అభినంద నీయమన్నారు. సర్పంచి పెటేటి స్వర్ణకుమారి మాట్లాడుతూ ఆలిండియా గేట్ ఎంట్రన్స్ పరీక్షలలో మొదటి ప్రయత్నంలోనే 9వ ర్యాంకు సాధించిన సాయి చరణ్‌కు అభినందనలు తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నత స్థితికి ఎదిగారని అన్నారు. అనంతరం సాయి చరణ్‌కు హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూల మాలలు వేసి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. సాయి చరణ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా కాకుండా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటే ఏ ప్రశ్నకైనా జవాబు రాయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పేటేటి. రామకృష్ణ, ఉప సర్పంచి పి. రాజు, సిహెచ్. రామకృష్ణ, కిషోర్ బాబు, సిహెచ్. శ్రీనివాస్, నల్లజర్ల సత్యనారాయణ, పి. కనక లింగేశ్వరరావు, పి.సత్యనారాయణ, పువ్వుల గణపతి, గుడిపాటి రామకృష్ణ, దొరబాబు, నూనెశివరామకృష్ణ, టి. సింగరయ్య, పి. రమేష్.జి. గోవిందరాజు, సురేష్, గ్రామస్తులు, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలి

కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -మొగల్తూరు: జిల్లాలోని వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నారని, విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు, గురువారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి బిసి బాలికల వసతి గృహం, ఎస్.బి.ఎం జిల్లా పరిషత్ హై స్కూల్ లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తనిఖీ చేసి వసతి గృహంలో చేపట్టి, పూర్తిచేసిన పనులను పరిశీలిం చారు. ఇంకా పెండింగ్ పనులు ఉంటే చేయించాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లోరింగ్ పనులను, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పనులను, పైప్ లైన్ ల లీకేజ్ పనులను పూర్తి చేసినట్లు హౌసింగ్ పీడీ జిల్లా కలెక్టర్‌కు వివరిం చారు. అనంతరం వసతి గృహ విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో అన్ని పనులను పూర్తి చేసామని, బాగా చదువుకుని విద్యలో రాణించాలని సూచించారు. అనంతరం వసతి గృహాన్ని ఆనుకుని ఉన్న ఎస్‌బిఎం జడ్పీ హై స్కూల్‌ను పరిశీలించి, తొమ్మిదవ తరగతి విద్యార్థులతో కొద్ది సమయం ముచ్చటించారు. అనంతరం ఉపాధ్యాయు లతో మాట్లాడుతూ ఎనిమిదో తరగతి నుండి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

చూపాలన్నారు. పదో తరగతి చదివే నాటికి మెరుగైన రీతిలో ఉంటారన్నారు. చదువుతోపాటు కెరియర్‌ను ఎలా మలుచుకోవాలి, పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు చదివితే ఏఏ అవకాశాలు ఉంటాయి తదితర విషయాలను తరచూ పిల్లలకు తెలియజేయాలన్నారు. ఆమె వెంట నరసాపురం ఆర్డీవో దాసిరాజు, మొగల్తూరు తహసిల్దార్ కే.రాజ్ కిషోర్, ఎంపీడీవో సిహెచ్.త్రిశూలపాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామరాజు, సర్పంచ్ అడ్డాల సూరిబాబు, ఎంపీటీసీ తిరుమణి స్వామి, తదితరులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో పరింపూడి గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చిర్రి బాలరాజు గురువారం ప్రారంభించారు. ముందుగా జల జీవన్ మిషన్ ద్వారా 49. 90 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంకుకు, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావుతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచి నీటి ట్యాంకులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనం తరం గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో భాగంగా భవన నిర్మాణ కార్మికులకు నిర్మిస్తానన్న భవనాన్ని రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరి 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన భవనాన్ని, భవనం నిర్మించడానికి సహకరించిన పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఇమ్మణి రాజేశ్వరి,

సర్పంచ్ విజయ కుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. భవన నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన దాత పైడిముక్కల కృష్ణ ను, రాజేశ్వరిని ఘనంగా సత్కరించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వెనుక నూతనంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలదేవి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, పట్టణ జనసేన అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో కిరణ్ కుమార్, ముప్పిడి చిన్నబాబు, కూటమి పార్టీల నాయకులు ,కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ లేక జగనన్న కాలనీవాసుల ఇబ్బందులు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం మోగల్లు గ్రామంలో కేటాయించిన జగనన్న కాలనీకి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీకి పక్కనే రొయ్యల చెరువులు ఉండడంతో ఆ చెరువులలో నీరు తోడుతున్నప్పుడు కాలనీ మొత్తం మునిగిపోతుందని కాలనీవాసులు వాపోతు న్నారు. ఈ విషయమై ఎన్నోసార్లు అధికారు లకు మొరపెట్టుకున్నా పరిష్కారం చూప డంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కాలనీ మునిగిపోవడం రాత్రి సమయాలలో దోమలతో కాలనీ వాసులు పడుతున్న



బాధలు వర్ణనాతీతం. చుట్టూ ఉండే విష సర్పాలు బయటకు వచ్చే ప్రమాదం ఉందని ఆ ప్రాంతవాసులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జగనన్న కాలనీ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా డ్రైనేజీని నిర్మించాలని కోరుతున్నారు.

ఏపీలో 5,840 మెగావాట్ల సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ఆంధ్రప్రదేశ్‌లో 5,840 మెగావాట్ల సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు ఉన్నట్లు కేంద్రం వెల్లడించిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో థర్మల్ పవర్ ప్లాంట్ల ఇంధన సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచడానికి తీసు

కున్న చర్యలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ గురువారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. మినిస్ట్రీ ఆఫ్ పవర్ పాత సబ్-క్రిటికల్ యూనిట్లకు బదులుగా అధిక సామర్థ్యం గల సూపర్ క్రిటికల్, అల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తు న్నట్లు కేంద్ర మంత్రి నాయక్ తెలిపారు. 2025 మార్చి 28 నాటికి భారతదేశంలో 98 సూపర్ క్రిటికల్ యూనిట్లు (68,070 మెగావాట్లు) మరియు 8 అల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్లు (5,560 మెగావాట్లు) ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో 5,840 మెగా సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు ఉన్నాయని కేంద్రమంత్రి బదులిచ్చారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థ్యాన్ని మెరుగుపరిచేం దుకు పీఏటీ పథకం అమలు చేయబడిందని, ఈ పథకం మూడు సంవత్సరాల వ్యవధిలో ఉత్పత్తి నిష్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరి చేందుకు ఉద్దేశించబడిందన్నారు. దేశవ్యాప్తంగా 184 గిగావాట్లు సామర్థ్యాన్ని కవర్ చేస్తుందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 11.2 గిగావాట్లు ఉన్నాయని, ఈ కార్యక్రమం ద్వారా 7.73 మిలియన్ టన్నుల ఆయిల్ సమానమైన ఇంధన పొదుపు సాధించబడిందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 0.146 మిలియన్ టన్నులు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు.

మరో గ్రంథాలయాల ఉద్యమానికి శ్రీకారం చుట్టాలి

పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్ని అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ నిధులు కేటాయించాలని, పుస్తకాలు కొనుగోలు చేయాలని గ్రంథాలయాల పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా ప్రతినిధుల సమావేశం పట్టణంలోని స్థానిక ఫ్లాష్ టీమ్ కార్యాలయంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి బివిన్ సాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న శివప్రసాద్ మాట్లాడుతూ మనం చెల్లిస్తున్న ఆస్తిపన్నులో గ్రంథాలయ పన్ను కూడా ఉంటుందనే విషయం చాలామందికి తెలియదని కానీ ఆ నిధుల్ని గ్రంథాలయాల అభివృద్ధికి ఇవ్వడం లేదని అనేక గ్రంథాలయాలు నిర్వీర్యం అవుతూ ఉన్నాయని తెలిపారు. గ్రంథాల యాల్లో నూతన పుస్తకాలు కొనుగోలు చేయడం లేదని నూతన ఉద్యోగ నియామకాలు లేవని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 27 న విజయవాడ ఎంబి విజ్ఞాన భవనంలో రాష్ట్ర సదస్సు జరగనుందని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రంథాలయ సంఘం కార్యదర్శి ఎల్. వెంకటేశ్వరరావు, మానవతా కార్యదర్శి ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల సర్వో త్తమరావు వంటి వారు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమం నేటి మన ముందు పునర్వికాస ఉద్యమం సాగించే బాధ్యత భావి తరానికి సాహిత్యం అందించే బాధ్యత ఉందని అన్నారు. సాగర్ మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యం వికాసానికి అరసం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం ఏలూరు జిల్లా కమిటీని ఎంపిక చేశారు. గౌరవ సలహాదారులుగా లేళ్ళ వెంకటేశ్వరరావు, ఆలపాటి నాగేశ్వరరావు, కన్వీనర్‌గా నాగాస్త్రం, కో కన్వీనర్లు గా దేవరకొండ వెంకటేశ్వర్లు, వీరమల్ల మధు ఎన్నికయ్యారు.

కమిటీ సభ్యులుగా బి ఎన్ సాగర్, ఆర్ ఎస్ దాంగే, పిపి శాస్త్రి, ఇబ్రహీం, నిమ్మగడ్డ అశోక్, ఆనంద నాయుడు, పి.ఆంజనేయులు, వీర్ల శ్రీరాములు, వీరభద్రరావు, ముత్యాల సాంబశివరావు ఉన్నారు. సమావేశంలో అరసం రాష్ట్ర కమిటీ సభ్యులు పరుచూరి అజయ్, అరసం అరుణ కుమార్, ఏలూరు జిల్లా ప్రతినిధులు ఫ్లాష్ శ్రీనివాస్, జీవీఎల్‌నరసింహారావు, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సమాజాన్ని కాపాడాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాలకు సంఘీభావం తెలియజేస్తూ కొయ్యలగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎం. దేవసహాయం ఆధ్వర్యంలో హత్యకు కారణమైన దోషులను శిక్షించాలని కోరుతూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో జిడిఎం చర్చి వద్ద నుండి వివిధ క్రైస్తవ సంఘాల కాపరులు, విశ్వాసులు, ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వరకు వచ్చి తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎం. దేవసహాయం మాట్లాడుతూ క్రైస్తవ ప్రబోధకులు ప్రవీణ్ పగడాల మృతి తమకు ఎంతో దుఃఖాన్ని మిగిల్చిందని, ఆయన మరణం సాధారణ ప్రమాదమా, లేక ఎటువంటి అనుమానాస్పద విషయాలు ఉన్నాయా అన్న పరిస్థితిలో, సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేకూర్చి, క్రైస్తవ సమాజాన్ని కాపాడాలని అన్నారు. సెక్రటరీ బాలస్వామి మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా క్రైస్తవులకు చెందిన చర్చిలను కూల్చి వేస్తున్నారని, క్రైస్తవులను అన్యాయంగా చంపేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి. శామ్యూల్ రాజు, కె. డానియేల్, పాల్ అన్న, బెంజిమెన్, సింగ్, కే బాబురావు, టి.ఎన్. స్నేహన్, మండలంలో ఉన్న అన్ని గ్రామాలలోని చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సోదరి, సోదరమణులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు

విశాలాంధ్ర- ఉండి : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పెద్దపుల్లేరు చిన్నపుల్లేరు పాముల పర్రు ఉండి గ్రామాలలోని పంట మురుగు కాలువలతో పాటుగా రోడ్లు వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను సైతం కూలీలు తొలగిస్తున్నారు. కోళ్ల పర్రు ములుగు కాలువలోని గుర్రపు డెక్క, తూ డు, నాచును, తొలగించే పనులను మండల ఉపాధి కూలీ టెక్నికల్ అసిస్టెంట్ ఒమేగా రాజు క్షేత్రస్థాయి పర్యటన చేసి పరిశీలించారు. కూలీలకు ఉపాధి మేట్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. మెట్లు మస్తార్ విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. మస్టర్లు దిద్దిపాట్లు ఉండకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధి మెట్లు, కూలీలు పాల్గొన్నారు.

త్రివిధ జూనియర్ కళాశాల ప్రారంభం

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు త్రివిధ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో 2025 -26 విద్యా సంవత్సరం నుంచి జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాల ప్రారంభిస్తున్నట్లు కరస్పాండెంట్ సబ్బినేని శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నూజివీడులో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరడానికి పునాది వేసిన త్రివిధ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో త్రివిధ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి నాలుగు కోర్సులకు అనుమతి వచ్చినప్పటికీ ఈ ఏడాది ఎంపీసీ కోర్సును మాత్రమే ప్రారంభిస్తున్నట్లు, విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్ విధానంలో విద్యా బోధన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి కళాశాల అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: ఉద్యోగులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని ఎస్ఐ ఎం. జయబాబు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో పదవీ విరమణ చేసిన ఎఎస్ఐ జయకుమార్‌ను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జయబాబు మాట్లాడుతూ జయ కుమార్ నిబద్ధతతో, అంకిత భావంతో పని చేసారని తెలిపారు. తన కున్న అనుభవంతో ఎన్నో సమస్యలను కేసుల వరకు రాకుండా ఇరువర్గాలను సమన్వయ పరిచి న్యాయం జరిగేలా చేసారని ఆయన తెలిపారు. సన్మాన గ్రహీత జయకుమార్ మాట్లాడుతూ 38 సంవత్సరాలు పోలీసు శాఖకు సేవలందించి ఆరోగ్యంతో పదవీ విరమణ చేయడం ఆనందంగా వుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటెల్జెన్సీ ఎఎస్ఐ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, రైటర్ ఎం రాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రూ. 30 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు లాంటి అభివృద్ధి పనులు చేసి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని ప్రభుత్వ 'విప్, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని నవాబ్పాలెం, జగన్నాధపురం, మాధవరం, అప్పారావుపేట తదితర గ్రామాల్లో 30 కోట్లతో నిర్మాణం చేసిన సిసి, బిటి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేసి తనను గెలిపించారని వారి రుణం తీర్చుకు నేందుకు గ్రామాలను కోట్ల రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నియోజక వర్గంలో ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తూ అవినీతిరహిత సమాజాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. వచ్చే ఐదేళ్ళలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సహకారాలతో నియోజకవర్గంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, సర్పంచ్లు ముప్పిడి సూర్యకుమారి, ఉండ్రాజ వరపు చంద్రిక, ఆరుగొల్లు శ్రీనివాస్, కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

విశాలాంధ్ర -భీమవరం: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, చెట్లను మనం కాపాడితే చెట్లే మనల్ని కాపాడుతాయని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. సంస్కార్ స్కూల్ విద్యార్థులు సేవ్ ట్రీస్ .. సేవ్ ఎర్త్ అనే నినాదంతో గురువారం ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు మొక్కలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్త ప్రకృతికి ప్రణామం పర్యావరణాన్ని సంరక్షించడం మన కర్తవ్యమని, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రకృతిని కాపాడటం అనేది ప్రతిఒక్కరు బాధ్యతగా భావించి ఒక మొక్కనైనా పెంచాలని అన్నారు. అనంతరం విద్యార్థులు "మానవ మనుగడకు మొక్కలు ఎంతో ఉపయోగ కరం అనే విషయాన్నినాటక రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ నందమూరి రాజేష్, డైరెక్టర్ నందమూరి నాగ ప్రశాంతి, ప్రిన్సిపాల్ అడపా సత్యవతి, ఉపాధ్యాయులు ఆర్. హేమలత, బి. ప్రేమ్ కుమార్, వి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించి ట్రాక్టర్లు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: నిబంధనలు అతిక్రమించి అతివేగంతో ట్రాక్టర్లను నడపడంతో ప్రజలు బేజారెత్తు తున్నారు. లింగపాలెం మండలంలో ట్రాక్టర్లు నడిపే అనేకమంది డ్రైవర్లకు లైసెన్సులు లేవు.వీరికి నియమ నిబంధనలు తెలియటం లేదు. అతివేగం ఒక్కటే కాదు టేప్ రికార్డులను ఆన్ చేసుకొని ఫుల్ సౌండ్ పెట్టి పాటలు వినుకుంటూ ట్రాక్టర్లను నడుపు తున్నారు. పరిమితికి మించి ఓవర్ లోడ్ వేసుకొని అతివేగంగా వెళు తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారి పైనే కాకుండా వీధుల రహదారుల్లోనూ, రాత్రి సమయాలలో దీపాలు లేకుండానే ట్రాక్టర్లను తిప్పుతున్నారు. అతివేగం, విపరీతమైన పాటల మోతలతో వీటిని నడపడం వల్ల ప్రజలు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నడిపే ట్రాక్టర్లపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నా అధికారులు స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. రవాణాశాఖ అధికారులు నిబంధనలు అతిక్రమించి ట్రాక్టర్లు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : BHIMAVARAM

EP.NO.15/2020

Between :

Addala Venkatrao ... Dhr

And

1. Nethala Rehelamma

(Died & 4 Others ... JDrs

1. Name & Address of the 3rd JDR:

3. Golla Manikyam, W/o Yesuraju, D.No. 5-43, Yendagandi Village, Undi Mandal, W.G.Dist (BJCJC)..

పై నెంబరు పిటీషన్‌లో మీరు **3వ JDR** అయి ఉండి, కోర్టువారు జారీ చేసిన నోటీసును ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, మీరు **ది. 28-04-2025వ సం॥ 10.30 గంటల ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరు కాగలరని లేని యెడల మీ పరోక్షములో కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురని తెలియపర్చడమైనది.

Vundavalli Satyanarayana Murthy
B.Com, I.R.P.M, B.L.,
Advocate, Bhimavaram-1
భీమవరం : 03-04-2025

హెల్త్ సెంటర్ ప్రారంభం ఎప్పుడు?

విశాలాంధ్ర -నూజివీడు : నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తు న్నాయి.... అయినా ప్రారంభానికి మాత్రం ఇంకా నోచుకోలేదు నూజివీడు ఎంఆర్ అప్పారావు కాలనీలో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్. వివరాల్లోకి వెళితే నూజివీడు పట్టణ పరిధిలో అతి పెద్ద కాలనీగా ఉన్న ఎంఆర్ అప్పారావు కాలనీలో ప్రజలకు ఆరోగ్య వసతులు అందుబాటులోకి తెచ్చే క్రమంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభమై నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభానికి మాత్రం ఇంకా ముహూర్తం ఖరారు కావడం లేదు. ఈ కాలనీ లో సుమారు 8 వేల మంది ప్రజలు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఇక్కడ నిర్మితమైన ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభం జరుపుకొని ఆసుపత్రి కార్యకలాపాలు ప్రారంభం అయితే ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

నాణ్యమైన విద్య అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -నరసాపురం: వసతి గృహ విద్యార్థులకు మరింత శ్రద్ధగా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం నరసాపురం మండలం వలందల రేవు హెూలీల్యాండ్ సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో డైనింగ్ ప్రదేశాన్ని, వసతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదువు కోవాలని, ధైర్యంగా ఉండాలని సూచించారు. మీకు ఏ ఇబ్బంది ఉన్నా నరసాపురం ఆర్టీవోకు, కలెక్టర్లకు తెలియజేయాలన్నారు. నెలకు ఒకసారి వసతి గృహాన్ని తనిఖీ చేయాలని ఆర్టీవో కు సూచించారు. వసతి గృహం సూపరింటెండెంట్ తో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించి ప్రయోజనం చేయాలని, ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారి ఆర్.రాజేష్, ప్రాజెక్ట్ అధికారి పి.మమత, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ వి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

విద్యుత్ లోడును రాయితీపై క్రమబద్ధీకరించుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: విద్యుత్తులోడును క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగదారులు వినియోగించు కోవాలని ఏపీఈపీ డీసీఎల్ ఏలూరు డివిజన్ డిఇ అంబేద్కర్ కోరారు. ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ తీసుకున్నవారు అదనంగా విద్యుత్తును వినియో గిస్తున్నారు. విద్యుత్తు ఉపకరణాల అవసరం పెరగడంతో వినియోగం పెరుగు తుంది. ఇటువంటి సమయాలలో వినియోగదారులు అధికంగా విద్యుత్తును వినియోగిస్తున్నారు. వినియోగానికి తగ్గట్టుగా రుసుము చెల్లించకపోవడంతో పెనాల్టీలు విధించే పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు వినియోగాన్ని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 50% రాయితీ ఇస్తుందని డిఇ తెలిపారు.ఒక కిలోవాట్లలో కనెక్షన్ తీసుకున్న వారంతా క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. వినియోగదారులు సమీప విద్యుత్ ఉప కేంద్రాలలో సంప్రదించి వినియోగానికి తగ్గట్టుగా రాయితీపై సరఫరాను పెంచుకోవాలని తెలిపారు.

ప్రజలకు సమృద్ధిగా తాగునీటి సరఫరా చేయాలి

విశాలాంధ్ర - లింగపాలెం: మెట్టప్రాంతమైన లింగపాలెం మండలంలో వేసవి సీజన్లో తాగునీటి ఎద్దడి లేకుండా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్త వహించాలని మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్ ఆదేశించారు. లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈయన మాట్లాడుతూ కలెక్టర్ వెట్రి సెల్వి తాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ప్రజలకు తాగునీటి సరఫరా సమృద్ధిగా జరిగేలా కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ శ్యామలరావు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

స్పేర్ మోటార్ ఏర్పాటుకు నిధులు మంజూరు

విశాలాంధ్ర - దేవరపల్లి : వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ప్రతి గ్రామ పంచాయతీకి స్పేర్ మోటార్‌కు మండల పరిషత్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు దేవర పల్లి మండల పరిషత్ అధ్యక్షులు కేవికే దుర్గారావు తెలిపారు . దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ రివ్యూ మీటింగ్ సమావేశంలో ఎంపీపీ కేవికే దుర్గారావు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీకి నీటి ఎద్దడి లేకుండా ప్రజల సౌకర్యార్థం స్పేర్ పార్ట్స్ ఏర్పాటు చేయడం జరుగు తుందని దీనికి మండల పరిషత్ నిధులు రూ.20 లక్షల రూపా యలు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి పంచాయతీ ప్రజల అవసరాల దృష్ట్యా స్పేర్ మోటార్ ఏర్పాటు చేసి ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి నుంచి ప్రజలకు మీరు అందించాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వేణుగో పాల్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ఏఈ కుమారి, ఈవోపి ఆర్ డి రాజారావు ,హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు

గోదావరి ఒలింపియాడ్‌లో వివేకానంద విద్యార్థులకు
రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర - రాజోలు : గత డిసెం బర్‌లో జరిగిన గోదావరి ఒలింపియాడ్‌లో డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండ లం విశ్వేశ్వరాయపురం లోని వివేకానంద ఉన్నత పాఠశాలలో తొమ్మిది, పది తరగతులు చదువుతున్న తాడి ప్రిన్స్, నల్లి దీక్షితలు గోదావరి తెలుగు, హిందీ ఒలింపియాడ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం సాధించి మిగిలిన విద్యార్థులకు ఆదర్శం గా నిలిచారు. ఈ సందర్భంగా గురు వారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇరువురిని పాఠశాల కరెస్పాండెంట్ పివివి వర ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్, ఫణిలక్ష్మి, పద్మజ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - కొవ్వూరు : పాదచారులకు తమవంతుగా సహాయమందించే దిశగా కొవ్వూరు పోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ద్వారా చలివేంద్రాలను నిర్వహిస్తున్నామని ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గెల్లా రాజు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని దుర్గా స్టుడియో వద్ద గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మునిసిపల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్ ప్రారంభించారు. పాదచారులకు సభ్యుల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిష నర్ నాగేంద్ర మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా చలివేంద్రాలు చాలా అవసరమని, ఆదిశగా సేవలందిస్తున్న పోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. గెల్లా రాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం చలివేంద్రాలను అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. కమిషనర్ నాగేంద్రను, డ్రగ్స్ కెమిస్ట్రీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మద్దుల సోమరాజును దుశాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఉండవల్లి అప్పన శీను, జిల్లా గౌరవ అధ్యక్షులు పోకల రవి. శశాంక్. డి శ్రీనివాస్. గెల్లా సాగర్. బి. పోసి రత్నం. బరీష్. సురేష్. జి. విజయ్. శివాజీ, యూనియన్ సభ్యులు కిరణ్ మెడికల్ స్టోర్స్ పోకల మధు పాల్గొన్నారు.

రహదారుల పటిష్టతకు సత్వర చర్యలు చేపట్టాలి

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

విశాలాంధ్ర - సీతానగరం : రాజానగరం నియోజకవర్గంలో రోడ్ల పటిష్టతకు సత్వరం చర్యలు చేపట్టాలని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. గురువారం ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమావేశం అయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ రాజానగరం నియోజవర్గంలో 326 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయని అందులో 30 రోడ్లు ఎం.డి.ఆర్ కింద, 6 రోడ్లు స్టేట్ హైవేస్ కింద ఉన్నాయని ఈ రోడ్లు పటిష్ట తకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రఘుదేవపురం, మల్లంపూడి ఆర్ బి రోడ్డు పనులు ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించలన్నారు. అలాగే సీతానగరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న క్రీడా వికాస్ కేంద్రం మిగిలిన ఉన్న పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. సీతానగరం మండలంలో రాపాక రోడ్డు మెట్ట గంగాలమ్మ గుడి వరకు బాగా పాడయ్యిందని, దాదాపు 3 కిలోమీటర్లు రోడ్డు రిపేర్లు అవసరమన్నారు. కోటికేశవరం,నాగంపల్లి 3 కిమీ రోడ్డుకు నిధులు మం జూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని రోడ్లు పటిష్టతకు అధి కారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ కాంతం, ఈఈ ఎస్ బి వేంకటేశ్వర రెడ్డి, డి.ఈ సతీష్, ఏ ఈ విరన్న బాబు, గుత్తేదారులు పాల్గొన్నారు..

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంట

విశాలాంధ్ర - దేవరపల్లి : రైతు భూసారాన్ని పెంపొందించుకుని ప్రకృతి వ్యవసా యాన్ని ముందుకు తీసుకెళ్లాలని జిల్లా వ్యవ సాయ అధికారి మాధవరావు పేర్కొన్నారు. గోపా లపురం నియోజకవర్గంలో దేవరపల్లి గోపాల పురం నల్లజర్ల మండలాలకు సంబంధించి ఖరీఫ్ 20 25 యాక్షన్ ప్లాన్ పై శిక్షణదేవరపల్లిలో పొగాకు బోర్డు రైతు భవనంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతుల శిక్షణ జరిగింది . ఈ సమావేశంలో మాధవరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన పంటలు చాలా నాణ్యమైనవిగా ఉంటాయని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా ఉత్పత్తి చేసిన పంట నాణ్యమైనది కాకుండా ఆరోగ్యానికి మంచిదే అని ఆయన అన్నారు. భూసారాన్ని పెంపొందించడానికి సేంద్రియ ఎరువులు పశువుల పెంట పచ్చిరొట్ట పిల్లి పెసర వేసుకొని భూసారాన్ని పెంపొందించుకోవాలని సన్న చిన్న కారు రైతులు మహిళా రైతులు భూమి ఉన్న ప్రతి రైతు వ్యవసాయం చేయాలని అన్నారు. సబ్సిడీని కోసం ఈ పంట నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడిఏ చంద్రశేఖర్ డిపిఎం తాతారావు మండల వ్యవసాయ అధికారులు విజయ్ కమల రాజు రాజారావు ఏడిపివో వలి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గద్దె రమాదేవి, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది , ఆదర్శ రైతులు, మహిళా రైతులు ఘనంగా సత్కరించారు. ఆదర్శ రైతులు గద్దె మునేశ్వర రావు చాపల సత్యవతి గడ జోగేంద్ర ప్రసాద్ పిచ్చికల బ్రహ్మానందం గద్దె హరిచంద్ర ప్రసాద్ కాండ్రేగుల సూర్యారావు మామిడిపల్లి వెంకటేశ్వరరావు ఉన్నమట్ల దుర్గాప్రసాద్ దాబర్తి రామకృష్ణ సురేష్ గద్దే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి - పల్లెబాటలో ఎమ్మెల్యే బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజలకు నాకు ఒక ఫోన్ కాల్ దూరం అంతేనని ఎవరికి ఏ కష్టం వచ్చినా వాటిని తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని నియోజ కవర్గ ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ అన్నారు. మండ లంలోని పాల చర్ల గ్రామంలో జరిగిన పల్లెబాట కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల గ్రామవిధుల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలు సుకున్నారు. దీనిలో భాగంగా పలువురు నేతలు, స్థానిక ప్రజలు ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ మాట్లా డుతూ రాజానగరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అం దుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరా రు. గ్రామాల్లో మౌలిక వసతులు, నిత్యా వసరాలైన తాగునీరు, సాగునీరు ఇబ్బం దులు లేకుండా అన్ని చర్యలు చేపట్టి నట్లు చెప్పారు. అనంతరం జనవాణి ద్వారా ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణ చేపట్టారు.ఆయా సమస్యల పరిష్కారానికి అధి కారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచిం చారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చంటిబాబు, నాయకులు దేశాల శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సోలార్ యూనిట్లు పంపిణీ

విశాలాంధ్ర - రామచంద్రపురం : రామచంద్ర పురం నియోజకవర్గం ద్రాక్షారామాలో ఆదివారపు పేట లోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ చేనేత సహకార సంఘంలో, చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్టాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా మంజూరైన సోలార్ యూనిట్లను కూటమి పార్టీ నాయకుడు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో 25 మంది చేనేత కార్మికులకు సోలార్ యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్టాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని మరియు సోలార్ యూనిట్లు పంపిణీ ద్వారా విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో కూడా చేనేత పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు, కూటమి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ చంద్రన్న సమావేశ మందిరంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో అనుపమ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమా వేశానికి మండల పరిషత్ సభ్యులు ఎంపీటీసీలు, సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధి కారులు, హాజరై గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులు తమ వద్ద ఉన్న నివేదికలతో వివరించారు. జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న మెడికల్ సిబ్బంది, సూపర్వైజర్లు, డాక్టర్లు పనితీరు అసంతృప్తిగా ఉందని గతంలో కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంటే తూర్పుగోదావరి జిల్లాలోని ప్రథమ స్థానంలో ఉండేదని 30 పడకల ఆసుపత్రిగా మంచి పేరు తెచ్చుకున్న ఆరోగ్య కేంద్రం నేడు ఇక్కడ పని చేస్తున్న డాక్టర్లు మెడికల్ సిబ్బంది సరైన ఆదరణ చూ కపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరు ప్రతిష్టలు మంట కలిశాయని ఆరోపించారు. దీనికి వివరణ కోర గా మెడికల్ ఆఫీసర్ ఏంజెల్స్ తన వచ్చి మూడు నెలలు కావస్తుందని ఇక్కడ పరిస్థితులు ఏమి తనకు అర్థం కావ డం లేదని, దీనిపై జిల్లా అధికారులకు నివే దిక పం పించాలని జడ్పిటిసి సుబ్బారావు ఎంపీడీవోను కోరారు. ఏఓ రాజేష్ మాట్లా డుతూ రబీ పంట చేతికొస్తున్నందున రైతు సేవా కేంద్రా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. హౌసింగ్, పంచాయతీ, విద్యాశాఖ, వెటర్నరీ, ఆర్డబ్ల్యూఎస్, మొదలగు శాఖలపై సమీక్ష నిర్వహించారు.

దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : స్థానిక పాత బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న కరివేపాకు పేటలో నివా సం ఉంటున్న కారు డ్రైవర్ ఆకుల సురేష్ పై బుధవారం రాత్రి 11:45 గంటలకు ముగ్గురు వ్యక్తులు దాడి చేసి నట్లు ఫిర్యాదు అందినట్టు ఎస్ఐ శ్రీను నాయక్ తెలి పారు. గురువారం ఎస్ఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ ఆకుల సురేష్ రాత్రి సమయంలో రైలు ఎక్కేందుకు వెళు తుండగా పిల్లి కార్తీక్ స్నేహితులు అయినవిల్లి వినయ్, అయినవిల్లి అంజి వెనుక నుండి వచ్చి అకారణంగా బూతులు తిట్టి, పిడుగుద్దులు గుద్ది పీక మీద చాకు పెట్టి ఇంట్లో ప్రవేశించి తన భార్యను కూడా భయపెట్టి తమ వద్ద ఉన్న రూ.1500 తీసుకుపోయినట్టు ఫిర్యాదులో పేర్కొన్నట్టు చెప్పారు. బిఎస్ఎన్ఎల్ పాత భవనం వద్ద ముద్దాయిలు ఉన్నారన్న సమాచారంతో ముగ్గురు ముద్దా యిలను అరెస్టు చేశామని తెలిపారు. పి కార్తీక్ గత ఏడాది సెప్టెంబర్ రెండవ వారం చివరిలో ఒకడే మద్యం తాగి ఉండి కరివేపాకు పేటనా నివాసం ఉం టున్న బచ్చు సత్యవతి(వృద్ధురాలు) ఇంట్లోకి ప్రవేశించి గాయపరిచి ఆమె చేతులకు ఉన్న బంగారు గాజులు అనుకుని (రోల్డ్ గోల్డ్) గాజులు తీసుకెళ్లినట్టు ముద్దాయి ఒప్పుకొన్నాడని ఎస్ఐ తెలిపారు. వీరి వద్దనుండి సాం సంగ్ మొబైల్, నగదు 1500, నేరానికి ఉపయోగించిన చాకు, 4 రోల్డ్ గోల్డ్ గాజులు, 6,500 విలువ చేసే ఇతర వస్తువులు స్వాధీనం చేసుకొని, ముద్దాయిలను కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని చెప్పారు.

"శక్తి యాప్" పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో 'సైబర్ క్రైమ్' అవేర్నెస్, "డ్రగ్స్ వద్దు బ్రో.." "శక్తి యాప్" పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్. డా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధి ఎస్పి జి బిందు మాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వాడినా, రవాణా చేసిన చాలా నష్టపోతారని, విద్యార్థులందరూ ఈ విషయం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ తీసుకున్న, కలిగి ఉన్న,రవాణా చేసినట్లు దొరికిన విద్యార్థులు ఎటువంటి కఠినమైన శిక్షలు ఎదుర్కోవలసి ఉంటుందో సెక్షన్‌లతో సహా వివరించారు. బిందు మాధవ్‌ను ఆదిత్య యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్. డా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ డా ఎంబి శ్రీనివాస్, పెద్దాపురం డిఎస్పి సిఆర్ రాజు, ఎస్‌బిడిఎస్ పి శ్రీరామ్ కోటేశ్వరరావు, ట్రైనింగ్ డిఎస్పి సిహెచ్ జీవన, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వైఆర్‌కె శ్రీనివాస్, గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివనాగు, డా టి నీలిమ, వివిధ విభాగాధిపతులు అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర - చాగల్లు: మండలంలోని వ్యాపారం చేస్తున్న షాపు యజమానులతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ వ్యాపారస్తులు అందరూ వ్యాపారం చేసుకోవడమే కాకుండా సామాజిక బాధ్యతను పాటించాలని, అందులో భాగంగానే షాప్ చుట్టూనే కాకుండా పబ్లిక్ ఏరియా కూడా కవర్ అయ్యేలాగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దొంగతనాలు నియంత్రణ కోసం, భద్రత కోసం, ఒక ఫ్రెండ్లీ పోలీస్‌గా కోరుతున్నానని తెలిపారు. దీనికి వ్యాపారస్తులు ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

సుబ్బారెడ్డికి ఘన సత్కారం

విశాలాంధ్ర - పెద పూడి, అనపర్తి : సమా జసేవే పరమావధిగా భావిస్తూ విశేష సేవలం దిస్తున్న నల్లమిల్లి సుబ్బా రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గురువారం స్థానిక టీజీఆర్ ఫంక్షన్ హాల్లో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో సుబ్బారెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ రెడ్డి, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి (గోపి), తాడి రామచంద్రారెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, చింతా వీర్రాఘవరెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, ఎన్డీఏ నేత నల్లమిల్లి గోపాల కృష్ణారెడ్డి, తాడి సతీ రెడ్డి, శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులు ఎం దుర్గా ప్రసాద్, సత్తి వెంకటరెడ్డి (బుల్లితమ్ముు), సత్తి పోతా రెడ్డి, చింతా నాగూ రెడ్డి, నల్లమిల్లి ఆది రెడ్డి, నల్లమిల్లి విను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంక్షేమానికి యుటీఎఫ్ సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావ

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని నర్సిపూడి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ అకాల మరణం పొందిన యూటిఎఫ్ సభ్యులు గొంగడ ఆనంద రావు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు యూటీఎఫ్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ మండల శాఖ పక్షాన రూ.3 లక్షల చెక్కును ఏర్పాటు చేశారు. దీంతో యుటిఎఫ్ మండల శాఖ కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావును ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా గురువారం అదే ఉన్నత పాఠశాలలో ఓదార్పు సమావేశం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఇది సామాజిక స్పృహ కలిగి ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి యుటిఎఫ్ ఎనలేని సేవలు చేస్తుందన్నారు. యూటీఎఫ్ సంఘాన్ని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా కూటమి సీనియర్ నేతలు ఈదల సత్తిబాబు, రాయుడు బాబ్జి, దున్నే స్వామి నాయుడు, ఉండమట్ల బాలాజీ, పవన్, తదితరులు హాజరై యుటిఎఫ్ సంఘ సభ్యులను అభినందించి, మరిన్ని సేవా కార్యక్రమాలు మీ సంఘం ద్వారా జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బి అప్పాజీ, ఎంఈఓ 2 సుబ్బరాజు, యూటీఎఫ్ నేతలు వైవివి రమణ, పివివిజిఎస్ఎన్ మూర్తి, దాసరి నాగేశ్వరరావు, బొంతు లోకేష్, జ్యోతి బస్సు, బేతనీడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల లాభసాటి కోసం ఆధునిక యంత్రాలు అందజేత

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : రైతుల లాభసాటి కోసమే ఆధునిక యంత్రాలను అందిస్తున్నట్టు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం ఆయన కిర్లంపూడి మండలం తామరాడలో మండల వ్యవసాయ అధికారి జోకా అమృత ఆధ్వర్యంలో జొన్నల స్వామి అనే రైతుకు పవర్ టీల్లర్‌ను, అపరాల సాగు రైతులకు మినుముల విత్తనాలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రైతాంగానికి సహకారం అందించేందుకు ఆధునిక యంత్రాల పంపిణీ చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎక్కడ ఆధునిక యంత్రాలు పంపిణీ చేసిన దాఖలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవి, భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశిబాబు, తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, చదరం చంటి బాబు, నీలం శ్రీను, తూము కుమార్, దేవరపల్లి మూర్తి, గుడాల రాంబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుర్ల చిన్నబాబు, జ్యోతుల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, సేనాపతి చెల్లారావు, కంచుమర్తి రాఘవ, పాఠం శెట్టి రవి, బోదిరెడ్ల సుబ్బారావు తామరాడ ఎంపీటీసీ గోకాడ రాజా, పంచాది నానాజీ, కరణం బోరయ్య పాల్గొన్నారు.

డ్రైవింగ్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - రాజానగరం : డ్రైవర్లు తమ వృత్తిలో మరింత నైపుణ్యాలను పెంపొందించుకోవాలనీ తూర్పు గోదావరి జిల్లా రవాణా శాఖాధీకారి ఆర్.సురేష్ అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబానా ఆధ్వర్యంలో 19 మంది డ్రైవర్లకు 13వ బ్యాచ్ శిక్షణ తరగతులు గురువారం ఘనంగా ప్రారంభమైయ్యాయి.శిక్షణ తరగతులు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ నేర్చుకున్న అభ్యర్థులు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సీ కలిగి ఉండలని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రజా రవాణా అధికారి కుమారి షర్మిలు అశోక మాట్లాడుతూ డ్రైవింగ్ లో మెలుకువలు తర్ఫీదు పొందేందుకు ఇటువంటి శిక్షణ తరగతులు దోహద పడతాయనీ చెప్పారు. డిపో మేనేజర్ షేక్ షబానా మాట్లాడుతూ 13వ బ్యాచ్ హెవీ లైసెన్స్ శిక్షణకు మొత్తం 19 మంది అభ్యర్థులు వచ్చారని, వీరిలో 16 మంది లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, హెవీ వాహనాల డ్రైవింగ్ లైసెన్స్, పొందుటకు శిక్షణకు వచ్చినట్లు చెప్పారు.మరో ముగ్గురు అభ్యర్థులు హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సీ కలిగి ఉండి, డ్రైవింగ్ లో మంచి నైపుణ్యతను సాధించేందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు ఎస్.కె. షబ్నం,అసిస్టెంట్ మేనేజరు అజయ్ బాబు, ఏఎంఎఫ్ రాజు, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ఇ.వి.ఎస్.ఎల్.రావు, పొల్లాన్ ,సిబ్బంది పాల్గొన్నారు.

7న వికాసవారి జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : "“వికాస, పిఆర్ గవర్నమెంట్ ఓకేషనల్ జూనియర్ కాలేజీ, కాకినాడ" సంయుక్త ఆధ్వ ర్యంలో ఏప్రిల్ 7వ తేదీ సోమవారం "జాబ్‌మేళా" నిర్వహించి, ఐటిసి లిమిటెండ్ ఫుడ్స్ డివిజన్‌లో ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పై ఉద్యోగాలకు ఐటిఐ, ఇంటర్(ఓకేషనల్) ఉత్తీర్ణులైన 29సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.11,000 నుండి రూ. 18,000 వరకూ జీతం, బోనస్, ఇఎస్ ఐ, పిఎఫ్ వంటి సౌక ర్యాలు ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ 7వ తేదీ సోమ వారం "పిఆర్ గవర్నమెంట్ ఓకేషనల్ జూనియర్ కాలేజ్, కాకినాడ" వద్ద ఉదయం 9.00గం.లకు సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 77993763333, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు వికాస జాబ్స్.కాం సంప్రదించవలెను.

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగల చోరీ

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని జొన్నాడ లంక గ్రామంలో గోదావరి నది ఏటిగొట్టు సమీపాన ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లో రాగి తీగలు చోరీకి గురైనట్లు స్థానిక రైతులు తెలిపారు. ఆ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందించేందుకు 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. అయితే రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి ట్రాన్స్ఫార్మర్‌ను ధ్వంసం చేసి దానిలోని రాగి తీగలను చోరీ చేశారన్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ విలువ సుమారు 2 లక్షల రూపాయలు ఉంటుందని స్థానిక లైన్మెన్ తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుని, ఆ ప్రదేశంలో మరొక ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుచున్నారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - ఆలమూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బీసీ కార్పొరేషన్, ఓసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఎంపీడీవో ఏ రాజు ఆధ్వర్యంలో స్థానిక వివిధ బ్యాంకులకు చెందిన మేనేజర్లతో కలసి మండలంలో ఆలమూరు, చింతలూరు, గుమ్మిలేరు, కలవచర్ల, మోదుకూరు, పెద్ద పల్ల, పినపల్ల, సంధిపూడి, సూర్యరావుపేట గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం మండలంలో 757 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, గురువారం మొదటి విడతగా 379 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా 296 మంది పాల్గొన్నట్లు, మిగిలిన అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించనునట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

గ్రామ ప్రజలకు సురక్షిత మంచినీరు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : సురక్షిత మంచినీరును గ్రామ ప్రజలకు ఉచితంగా అందించేందుకు నా తండ్రి సేనాపతి హరికృష్ణ పేరుతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తామరాడ గ్రామానికి చెందిన చెల్లరావు అన్నారు. కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో ఆయన సహాయంతో ఏర్పాటు చేసిన సురక్షిత ఉచిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గురువారం ప్రారంభించారు. చెల్లారావు మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ చేయాలని రూ.10 లక్షల బోరు, బిల్డింగ్, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి సురక్షిత మంచి నీరు అందించనున్నామన్నారు. గ్రామ టిడిపి నాయకులు అనుకుల శ్రీకాంత్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండే షన్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తామరాడ ఎంపీటీసీ రాజా, భూపాల పట్నం సర్పంచ్ వీరంరెడ్డి కాశిబాబు, జనసేన ఇంచార్జ్ తుమ్మల పల్లి రమేష్, టిడిపి నాయకులు తోట గాంధీ, చదరం చంటి బాబు, నీలం శ్రీను, తూము కుమార్, దేవరపల్లి మూర్తి, గుడాల రాంబాబు, పాల్గొన్నారు.

శ్రీ భావనారాయణ స్వామి సన్నిధిలో కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే పంతం నానాజీ

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ మండలం సర్పవరంలోని శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీతో కలిసి గురువారం దర్శించుకున్నారు. అనంతరం సర్పవరం ఏపీఐఐసీ భూములు అనుకుని ఉన్న దేవస్థానం భూములను రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి, భావనారాయణ స్వామి దేవస్థానం ఈవో ఎం లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపు తొలగించాలి

మహిళల ధర్నాకు సీపీఎం మద్దతు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం, అంబాజీపేట పేట మండలం మాచవరం ప్రధాన రహదారిని ఆనుకొని దళిత వాడల మధ్య ఏర్పాటు చేసిన బ్రాందీ షాపు(సత్యవైన్స్)ను తొలగించాలని అమలాపురం ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం వద్ద మహిళలు ధర్నాకి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున మద్దతు తెలియజేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పలుమార్లు అధికారులు వద్దకు వెళ్లినా, స్పందన కరువైందని న్యాయం జరిగే వరకు కూడా పోరాటం ఆగదన్నారు. అంబేద్కర్ విగ్రహం చెంతనే బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం పై దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబాజీపేట మాచవరం వెంకటేశ్వరకాలనీ జనావాసాలకు ఆనుకుని మద్యం షాపుని తొలగించాలని, లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకి దిగుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బీమాల శ్రీను తదితరులు మద్దతు తెలియజేశారు.

మడికి శ్రీరాములకు సన్మానం

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ హానరబుల్ చైర్మన్ గాను, ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం హానరబుల్ చైర్మన్‌గా నియమితులైన, డా బాబు జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మడికి శ్రీరాములుకు గురువారం సవరపు నాని బాబు అధ్యక్ష తన ఎత్తు రోడ్ దగ్గర కామనగరువు విక్టోరియా పేటలో జరిగిన సమావేశంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు నాని బాబు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా మడికి శ్రీరాములు ఉద్యోగ సంఘ నాయకులుగా ఉంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకారం అందిస్తూ జాతికి ఎంతో సేవ చేసారని, భవిష్యత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నేదునూరి వెంకట రెడ్డి ముమ్మూడి సతీష్, సవరపు ఏసు, నేదునూరి ప్రశాంత్, సవరపు ప్రసాద్, చెల్ల సాయి క్రిష్ణ, యస్ జగజ్జీవన్, ఎ కయాను, ఎ రాజు, యం ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామాలలో చెత్త సేకరణపై సర్వే

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో 10 గ్రామాల్లో చెత్త సేకరణ పై ఈనెల ఆరవ తేదీ నుండి సర్వే నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పెనుగుదురు గ్రామంలో గురువారం చెత్త సేకరణ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఐవీఆర్ సర్వే చేసి గ్రామాలలో పనితీరును అంచనా వేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం హక్కులు కాపాడడానికే వక్ఫ్ సవరణ బిల్లు

ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

విశాలాంధ్ర - కాకినాడ : ముస్లిం సోదర, సోదరీమణుల హక్కులు కాపాడం తోపాటు, వక్ఫ్ ఆస్తులు పరిరక్షించడానికి వక్ఫ్ సవరణ బిల్లు దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. బుధవారం లోక్ సభలో వక్ఫ్ సవ రణ బిల్లు-2025 పై జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుకు కోట్లు విలువచేసే 36.18 లక్షలు ఎకరాల భూమి ఉన్నప్పటికీ సరైన చట్టం, పర్యవేక్షణ లేకపో వడంతో వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. తొలుత వక్ఫ్ సవరణ బిల్లులో జిల్లా న్యాయమూర్తి చైర్మన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారి ఉండేలా ట్రిబ్యు నల్ పునః నిర్మించాలని ప్రతిపాదించారని, అయితే ముస్లిం మేధావుల వినతి మేరకు జాయింట్ పార్లమెం టరీ కమిటీలో చర్చించి ట్రిబ్యునల్‌లో కొత్తగా న్యాయ శాస్త్ర నిపుణున్ని చేర్చుతున్నారని గుర్తు చేశారు. గతంలో కలెక్టర్ లేదా డిప్యూటీ కలెక్టర్‌కు సర్వే బాధ్యతను అప్పగించాలని ప్రతిపాదించగా, విస్తృతమైన సమీక్షల తర్వాత వక్ఫ్ ఆస్తుల వివాదాలపై విచారణ నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ స్థాయి కంటే పై అధికారిని నియమించాలని జెపిసి సూచించిందన్నారు. సవరణ బిల్లు ఆమోదంతో మరింత జవా బుదారితనం, పారదర్శకతో వక్ఫ్ బోర్డు మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సవరణ బిల్లు ద్వారా ముస్లిం వర్గాల హక్కులకు మరింత రక్షణ కలుకుతుందని జనసేన పార్టీ బలంగా విశ్వసిస్తూ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. విస్తృతమైన చర్చలు, సంప్రదింపులు ద్వారా సమర్ధమైన బిల్లును రూపొందించేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేసిన కృషిని ఎంపీ అభినందించారు.

ప్రత్తిపాడు సబ్ జైలును సందర్శించిన జిల్లా జడ్జి సునీత

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జిల్లా జడ్జి గంధం సునీత ప్రత్తిపాడు సబ్ జైలును గురువారం సందర్శించి, సబ్ జైలులో ఖైదీలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మీకు న్యాయ సలహాలు అందించడానికి న్యాయవాదులు ఎవరైనా ఉన్నారా అని అలాగే భోజనం వసతి తదితర విషయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు పరిసరాల్లో, వంటశాల కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కాటం భాను, ప్యానల్ న్యాయవాదులు బుగత శివ, బొంగులూరి మధుబాబు, ఆకాశపు నాగమల్లేశ్వరరావు, అవసరాల దేవి, సబ్ జైలు సూపరిండెంట్ , పార లీగల్ వాలంటీర్స్ నాగదుర్గ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన



విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కాతేరులో తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో గురువారం జరిగిన అవగాహన సదస్సుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన లభించిందని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. ఈ సందర్భంగా తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా దృఢంగా ఉండేలా వారిని సన్నద్ధం చేయాలని అప్పుడే వారు వృద్ధిలోకి వస్తారని అన్నారు. జాతీయ స్థాయి పరీక్షలైన జెఈఈ (మెయిన్), జెఈఈ (అడ్వాన్స్) నీట్‌లలో తరచుగా విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మధ్యతరగతి తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు ఇచ్చే ఆస్తి కేవలం విద్య మాత్రమేనని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో దేశవ్యాప్తంగా జరిగే ఇంజనీరింగ్ (జెఇఇ మెయిన్ అడ్వాన్స్) పరీక్షలలో 25 మంది పరీక్ష రాస్తే కేవలం ఒక్కరికి మాత్రమే సీటు దొరుకుతుందని, అదే తిరుమలలో ప్రతి 4గురిలో ఒకరికి సీటు లభిస్తుందని, మెడికల్లో దేశవ్యాప్తంగా జరిగే నీట్ పరీక్షల ప్రకారం 16 మంది పరీక్ష రాస్తే కేవలం ఒకరికి సీటు లభిస్తుందని అదే తిరుమలలో ప్రతి ముగ్గురిలో ఒకరికి మెడికల్ సీటు వస్తుందని అన్నారు. తిరు మల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినిదేవి మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులే మొదటి గురువులని, వారిని చూసే ఎక్కువగా నేర్చుకుంటారని, పిల్లల నడవడికను చిన్నప్పటినుండే తల్లిదండ్రులు వారికి నేర్పాలని తెలిపారు. ఈ సదస్సులో విజ్ఞాన భారతి నేషనల్ సెక్రెటరీ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రి,అకడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి. శ్రీహరి,పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు, తిరుమల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కళలకు పూర్వ వైభవం

- నేడు అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన
- లాలా చెరువు రోడ్డులో ప్రదర్శనలకు ఏర్పాట్లు
- కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో కళలకి కాలచి అయిన రాజమహేంద్రవరం నగరం లోని లాలా చెరువు రహదారి మార్గం లో "అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన" కుఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి (క్రియేటివిటీ అండ్ కల్చర్) కమిషన్ చైర్పర్సన్ తేజస్వి తెలియచేశారు. గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో "అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన" కార్యక్రమ వివరాలు పాత్రికేయుల సమావేశంలో తెలియచేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ తేజస్వి మాట్లా డుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళలకి తిరిగి పూర్వ వైభవం తీసుకుని రావడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా కళలకు, సంప్రదాయాలకు ఎటువంటి ఆదరణ లభించలేదని పేర్కొన్నారు. అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శనని పురస్కరించుకుని ప్రముఖ కళాకారుల చిత్ర ప్రదర్శనలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకు అనుగుణంగా స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలి పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పర్యటన మంత్రి కందులు దుర్గేష్ చొరవ తో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున చేపట్టినట్లు ఆమె వివరించారు. ఈ " అమరావతి చిత్ర కళా వీధి ప్రదర్శన" ద్వారా వచ్చే నిధులతో రాజమండ్రీ లోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు ప్రతి ఏడాది ఈ వీధి ప్రదర్శన కొనసాగించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

'అరుంధతీయులు అసమానులు' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - కొవ్వూరు : బడుగు బలహీన వర్గాలలో జన్మించి దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుల జీవితాలను పుస్తకంలో పదులపరిచి అందరికీ అందించడం అభినందనీయమని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తాళ్లపూడి విజేత పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జొన్నకూటి వెంకట ప్రమోద్ కుమార్ రచించిన అరుంధతీయులు అసమానులు పుస్తకాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో జన్మించిన ఎందరో మహనీయులు దేశం కోసం సమాజం కోసం వివిధ రంగాలలో ఎన్నో సేవలను అందించాలని వారి సేవలను గుర్తిస్తూ వారి జీవితాలను , వారి చేసిన సేవలను పుస్తక రూపంలో ప్రచురించడం సంతోషిదాయకమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత చదువులను అభ్యసించి దళితుల అభ్యున్నతికి కృషి చేశారని రాజ్యాంగంలో దళితులకు అందించిన రిజర్వేషన్ లను, కల్పించిన హక్కులను తెలిపే విధంగా పుస్తకాన్ని రచించి దళిత బిడ్డల అభివృద్ధికి ప్రమోద్ కుమార్ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమనే రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, జనసేన సీనియర్ నాయకులు కొప్పాక విజయ్ కుమార్, కారుపాటి రాజు, తదితర దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని దినాల కల్పనకు కార్యాచరణ : కలెక్టర్

విశాలాంధ్ర - మొగల్తూరు: జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున పని దినాల కల్పనకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం మొగల్తూరు మండలం వారతిప్ప మురుగు కాలువలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేసి, మస్టర్ రిజిస్టర్‌ను పరిశీలించారు. కొందరు కూలీలు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేవని, వయస్సు కారణంగా వ్యవసాయ పనులు కూడా చేయలేక పోతున్నామని, ఉపాధి హామీ పనులు కల్పించడం వలన మాకు పని దొరుకుతుందని చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ వద్ద ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జాబ్ కార్డ్ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించడం లక్ష్యంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. వారతిప్ప డ్రైన్ కిక్కిస తొలగింపు పనుల నిమిత్తం 537 పని దినాలను కల్పించినట్లు పేర్కొన్నారు. పని కోరిన వారికి తప్పకుండా పనిని కల్పించాలని డ్వామా అధికా రులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డా.కేసిహెచ్ అప్పారావు, మొగల్తూరు తహసిల్దార్ కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, డ్వామా అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

శ్రీ సత్యసాయి తాగునీటి పథకం నిర్వహణ పనులను పకడ్బందీగా చేయాలి

విశాలాంధ్ర - ఏలూరు : స్థానికి గౌతమి సమావేశ మందిరంలో శ్రీ సత్యసాయి తాగునీటి పథకం నిర్వహణ పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఏలూరు జిల్లాలో ఈ పథకం గోపాలపురం, పోలవరం, చింతలపూడి, కొవ్వూరు నాలుగు నియోజకవర్గాలలో 14 మండలాలు, 158 గ్రామాల్లో 3.75 లక్షల జనా భాకు ఉపయోగపడే స్కీమ్‌ను మండలాలు వారీగా ఆపరేషన్ మెయింటెన్స్ మీద జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లా డుతూ జిల్లాలోని మెట్ట మండలాలలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న శ్రీ సత్యసాయి తాగునీటి పథకం నిర్వహణను పకడ్బందీగా చేయాలని, తాగునీటి సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని. తాగునీటి పథకాలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో కె.భీమారావు, ఆర్డబ్ల్యుయస్ యస్ఇ జి.త్రినాథ్ బాబు,నీటిపారుదల శాఖ యస్ఇ పి.నాగార్జున రావు,జిల్లా పంచాయితీ శాఖ అధికారి కె.అనురాధ, ట్రాన్స్ కో యస్ఇ సాల్మన్ రాజు,ఆర్ %డబ్ల్యు శాఖ ఇఇ వై.వి.యన్.కిషోర్ బాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

ఆక్వాలో సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - భీమవరం : ఆక్వా సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో మత్స్యశాఖపై సంబంధిత శాఖాధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగులో రైతులు అనుసరిస్తున్న సాంకేతిక పద్ధతులు, వినియోగిస్తున్న నూతన యంత్రాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆక్వా ఎక్స్చేంజ్, కౌంట్ 366 సంస్థలు ఉపయోగిస్తున్న అధునాతన పరికరాలు అయిన పవర్ మాన్, స్టార్టర్స్ , ఆక్వా బోర్డ్స్ వాటి నిర్వహణ గురించి ఆసంస్థ ప్రతినిధులు జాయింట్ కలెక్టరుకు, మత్స్యశాఖ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మత్స్యశాఖ అధికారులు ఆయా పరికరాలు వాడుతున్న రైతుల వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. యంత్ర పరికరాల వాడటం వల్ల విద్యుత్ ఆదాపై జిల్లాలో పది మంది రైతులు మీద పరిశీలన చేసి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆక్వాసాగు విస్తీర్ణం 1,33,037 ఎకరాలుకు 50,732 ఎకరాలు మాత్రమే ప్రభుత్వం ద్వారా రిజిస్టర్ అవడం, మిగిలిన సుమారు 80,000 ఎకరాలను మత్స్యశాఖ అధికారులు రిజిస్టర్ చేయించాలని ఆదేశించారు. ఆక్వా రైతులు వారి యొక్క చెరువులకు లైసెన్స్ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్. ప్రసాద్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్.ఎన్ .డి.రాజు, సిహెచ్. వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ బీచ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో జరుగుతున్న పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట వద్ద నన్ను ఎన్టీఆర్ బీచ్‌లో జరుగుతున్న పనులను గురువారం కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సందర్శకులకు అణువుగా కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌ను సుందరంగా, ఆకర్షణంగా తీర్చిదిదుతున్నామన్నారు. ఈ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బీచ్ ప్రాం తానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకం మైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిస రాలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేసి బీచ్ పనుల్లో పురోగతి కనబరచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్లాస్టిక్, తూటు, ఇతర పిచ్చిమొక్కలు తొలగించి క్లీన్ అండ్ గ్రీన్‌గా బీచ్ పార్క్ ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో ఇన్చార్జి పర్యాటక అధికారి చైత్రవర్షిణి, ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కుడా ఈఈ సీహెచ్ రామారావు, జిల్లా పంచాయతీ సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రైబ్యునల్ కేసులను పరిష్కరించాలి డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - భీమవరం: ట్రైబ్యునల్‌కు వచ్చే కేసులను వెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకొంటామని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కమిటీ రెండవ సమావేశం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ డివిజన్లు పరిధిలో వచ్చిన ట్రిబ్యునల్ కేసులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రతివారం జరిగే పిజిఆర్ఎస్‌కు సీనియర్ సిటిజన్స్ నుండి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నా యని అన్నారు. ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్ల లతో వేధింపులకు గురైనట్లయితే వారు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి వారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. వయోవృద్ధుల రక్షణ, పోషణ చట్టం ప్రకారం ప్రతి రెవెన్యూ డివి జన్ స్థాయిలోనూ కేసులు పరిష్కారించడానికి ట్రిబునల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. దాని ప్రకారం సీనియర్ సిటిజన్‌కి వారి బిడ్డల నుండి రక్షణ కల్పించి, పోషణ ఇప్పించటం జరుగుతుందని అన్నారు. ట్రిబునల్ పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ప్రస్తుతం ఉన్న మూడు సీట్లు కాకుండా అదనంగా పెంచాలని వయోవృద్ధుల కమిటీ కోరింది. వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం 2007 అవగాహన వాల్ పోస్టర్‌ను డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, డి ఎస్ పి ఆర్.జి జయసూర్య, డి ఎం అండ్ హెచ్ ఓ. డా.జి గీతా బాయి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఏ ఎన్ ఎస్ సత్యనారాయణ, ఉపాధ్యక్షురాలు ఏ.కృష్ణకుమారి, కమిటీ సభ్యులు వీరారావు, ఎం కేశవులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 07వ తేదీ నుంచి 13 వరకు వార్షిక కళ్యాణోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. దేవస్థాన కార్యాలయంలో అన్ని శాఖల అధికా రులతో ఎమ్మెల్యే సత్యానందరావు, కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎస్పీ కృష్ణారావు, ఆర్డీఓ శ్రీకర్, డీఎస్పీ మురళీ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన ధ్వజారోహణ కార్యక్రమం, 8వ తేదీన రథోత్సవం మరియు స్వామి వారి కళ్యాణం మహోత్సవం జరుగుతుందని తెలిపారు. 9వ తేదీన పొన్న వాహన సేవ, 10వ తేదీన సదస్యం, మహాదాశీర్వచనము, 11వ తేదీన తెప్పోత్సవం, 12వ తేదీన చక్రస్నానం, 13వ తేదీన శ్రీ పుష్పోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎస్పీ కృష్ణారావు, ఆర్డీఓ శ్రీకర్, డీఎస్పీ మురళీ మోహన్, ఎంపీడీవో వెంకట రామన్, తాసిల్దార్ టి రాజేశ్వర రావు, రావులపాలెం సిఐ విద్యాసాగర్ ఎస్సై ఎస్ రాము, తదితర అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కరుటూరి నరసింహారావు సెంట్రల్ డెల్టా వైస్ చైర్మన్, కాయల జగన్నాథం సర్పంచ్, బాబురావు సర్పంచ్, ఆలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రీసర్వే పనుల పరిశీలన

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం కురుకూరు లో జరుగుతున్న రీసర్వే పనులను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జాయింట్ కలెక్టర్ చిన్న రాముడ కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పరిశీలించారు అనంతరం కురుకూరు గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వేలో అనేక తప్పులు జరిగాయని సరిచేయాలని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనితో కురుకూరు గ్రామంలో ప్రారంభమయ్యాయి కురుకూరు గ్రామంలో 2500 ఎకరాలు వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇప్పటివరకు రెండు టీములు పనిచేస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కురుకూరు గ్రామ సచివాలయంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని వేచి ఉండాలని కోరారు. ప్రస్తుతం రెండు టీములు పనిచేస్తున్నాయని అతి త్వరలో మరో టీమును తప్పించి రీ సర్వేలో పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. రైతులు తమ సమస్యలను కలెక్టర్ ప్రశాంతికి వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం శ్రీనివాస్ ఐ.ఎస్ వెంకటేశ్వరరావు, వీఆర్వో యు రవి, గ్రామ సర్పంచ్ కొయ్యలమూడి అనంతలక్ష్మి, రైతులు ఎల్లమాటి భాస్కరరావు, గాంధీ కామేశ్వరరావు, కలగర శ్రీనివాసరావు, బేటిన వెంకటరావు, కొయ్యలమూడి శ్రీనివాస్, కొయ్యలమూడి అచ్యుతరాయుడు రైతులు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి రుణాలతో ఆర్థిక అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే, మేయర్ ఆకాంక్ష

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : కూటమి ప్రభుత్వం ప్రారంభించిన స్వయం ఉపాధి రుణ పథకం బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, ఓసీలు ఉపయో గించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ రుణాలకు సంబంధించి రెండు రోజులు స్థానిక ఏ ఎస్ ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న షాదీఖానాలో జరుగుతున్నాయి. మొదటి రోజు గురువారం జరిగిన ఇంటర్వ్యూ కార్యక్రమానికి శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య, మేయర్ నూర్జహాన్ పెదబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం పేదవారికి ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. 3 స్లాబులు గా సబ్సిడీ రుణాలను ప్రవేశపెట్టి రూ. 2 లక్షల రూపాయల నుండి రూ. 5 లక్షలు వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వీటిలో రూ.75 వేల నుండి రూ. 2 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. లబ్ధిదారులు కేవలం సబ్సిడీ కోసమే రుణం పొందకుండా స్వయంగా వ్యాపారాలను పెట్టి ఆ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం లక్ష 25 వేల మందికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్ల పరిధిలో మార్చి 31 తారీకు లోపు 5847 మంది దరఖాస్తు చేయగా 407 మంది ఈ రుణాన్ని పొందుతారన్నారు. వీరికి 4 కోట్ల 50 లక్షల రూపాయలు సబ్సిడీ అందిస్తామన్నారు.

డ్వాక్రా సభ్యులకు జీవనోపాధుల

సర్వే విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నిడమర్రు : డీఆర్‌డీఏ వెలుగు ఏలూరు జిల్లా నిడమర్రు మండలం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గత విభాగం 2025-26 సంవత్సరానికి ఎస్ హెచ్ జి సంఘంల, సభ్యుల జీవనోపాదుల ఏర్పాటు చేయుటకు సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని నిడమర్రు అసిస్టెంట్ ప్రోడక్ట్ మేనేజర్(ఏపీఎం) యం రత్నకుమార్ బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల కుటుంబ ఇతర అవసరాల కొరకు కావలసిన రుణ ప్రణాళిక తయారు చేయుటకు నిడమర్రు మండలంలో 147 మంది ఎన్యుమరేటర్స్‌ను గుర్తించి వారి ద్వారా ఒక్కొక్క ఎన్యుమరేటర్స్ 5'6 ఎస్ హెచ్ జి సంఘాలలో ఉన్న సభ్యులకు కావాల్సిన జీవనోపాదులు కుటు oబ అవసరాలకు కావలసిన రుణ ప్రణాళికలో తయారు చేయాలని ఆయన కోరారు. ఈ రోజు నిడమర్రు మండల సమైఖ్య కార్యాలయంలో రెండు రోజుల నుండి ఎన్యుమరేటర్‌కి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో సీసీ, వి ర్యూస్, అకౌంటెంట్ సిహెచ్ చంటి హాజరైనట్లు తెలిపారు.

ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని క్రైస్తవ సంఘాలు శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-టీ నరసాపురం: క్రైస్తవ మత ప్రభోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సమగ్ర న్యాయ విచారణ జరిపించి ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని క్రైస్తవ సంఘాల నాయకులు, విశ్వాసులు గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి తహశీ ల్దార్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ సెంటర్ లో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సాయిబాబాకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీ ప్రదర్శనను ఉద్దేశించి పాస్టర్లు బిఅనిల్ కుమార్, కె నిరీక్షణరావు, పి ఏసుపాదం, డి.సామ్యూల్ రాజు పలువురు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మృతిపై క్రైస్తవులకు అనేక అను మానాలు ఉన్నాయన్నారు. ఆయన మృతికి కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలన్నారు. పాస్టర్లు బి బెసలేలు, సిహెచ్ హోషేయ, ఆర్ మోషే, బి రమేష్, వై పాల్ చిన్నారావు, నవజీన్ పాల్, బి కిషోర్, ప్రేమ్ కుమార్, ప్రసన్నకుమార్, శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూకు 800 మంది హాజరు

విశాలాంధ్ర-టీ.నరసాపురం: చంద్రన్న స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూ కు 800మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎంపీడీవోల జి మణి కుమారి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చంద్రన్న స్వయం ఉపాధి సోపానంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో టి నరసా పురం యూనియన్ బ్యాంక్, మక్కినవారి గూడెం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, బొర్రంపాలెం కెనరా బ్యాంక్ పరిధిలో బీసీ,ఈ బీసీ, ఓసీ అభ్యర్థులు 1346 మంది దరఖాస్తు చేసుకోగా 800 మంది హాజరైనట్లు ఆమె తెలిపారు.

సర్వే బృందానికి సహకరించాలి

విశాలాంధ్ర-టీ.నరసాపురం: మండలంలోప్రారంభమయ్యే భూ సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ టి సాయి బాబా తెలిపారు. ఏపీ గుంట పంచాయితీలోని గుర్వాయి గూడెంలో భూ సర్వేపై రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే బృందాలు గ్రామ సరిహద్దులు సర్వే చేసిన అనంతరం రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు సర్వే చేస్తారని ఆయన తెలిపారు. సర్వే సమ యంలో రైతులు తమ పొలం దస్త్రాలు అధికారులకు చూపించి సర్వేకు సహకరించాలన్నారు. భూ సమస్యలు వుంటే సర్వే సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ స్రవంతి, సర్వేయర్ వెంకట రమణ, వీఆర్వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల దరఖాస్తులు పరిశీలన

విశాలాంధ్ర-భీమడోలు: చంద్రన్న స్వయం ఉపాధి సోపానం బీసీ, ఈ-బీసీ, కాపు కార్పొరేషన్ తో సహా పలు కార్పొరేషన్ల రాయితీ రుణ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ భీమడోలులో జరిగింది. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 11 గ్రామాలకు చెందిన 809 మంది దరఖాస్తు దారులకు ఎంపీడీవో పద్మావతిదేవి నేతృత్వంలో సచివాలయ సిబ్బంది,పలు శాఖల అధికారులు దరఖాస్తుదారుల సర్టిఫికెట్ వెరిఫికేషన్,ఇంటర్వ్యూలు నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ పద్మావతిదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చిన పలు కార్పొరేషన్ రుణాలకు మండ లంలోని 13 పంచాయతీల నుంచి 1,608 మంది దరఖాస్తులు చేసుకోగా మార్చి 28వ తేదీన భీమడోలు, అంబరుపేట గ్రామాల దరఖాస్తుదారులు 800మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా నేడు 11గ్రామాలకు చెందిన 809 దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన దరఖాస్తుదారులకు ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు వేసి, మంచి నీరు సౌకర్యం కల్పించినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. ఈవోఆర్డీ సుందరీ, ఏవో నాగరాజకుమారి,సచివాలయ సిబ్బంది, పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

నేడు స్వయం ఉపాధి స్వపానం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ

విశాలాంధ్ర- పాలకోడేరు : 2024 -25 సంవత్సరానికి సంబంధించి చంద్రన్న స్వయం ఉపాధి సోపానం పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయం నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోగల్లు, పరిధిలో గల 57 మంది దరఖాస్తుదారులకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గొల్లల కోడేరు పరిధిలో గల 51 మంది దరఖాస్తుదారులకు నేరుగా సంబంధిత బ్యాంకు అధికారులతో లబ్దిదారుల గుర్తింపు కార్యక్రమం గురువారం మధ్యాహ్నం మూడు గంటల ఐదున్నర గంటల వరకు ఉంటుందని ఎంపీడీవో వి.రెడ్డయ్య తెలిపారు. సంబంధిత దరఖాస్తుదారులు నిర్దేశించిన సమయానికి హాజరై ఈ ఎంపిక ప్రక్రియ సజావుగా సాగటానికి సహకరించాలని కోరారు.

సుఖ వ్యాధులపై మొబైల్ క్యాంపు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే డాక్టర్లను సంప్రదించి అనారోగ్యానికి అయినా కార ణాలను తెలుసుకోవాలని మొబైల్ క్యాంపు మేనేజర్ స్వాతి సూచించారు. గురువారం జీలుగు మిల్లిలో రామన్నపాలెం, అంబే ద్కర్ సెంటర్ ప్రాంతాలలో మొబైల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా టీబి, ఎయిడ్స్, లెప్రసీ అధికారి డాక్టర్ ఎం నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఉచితంగా పరీక్షలు చేసి రిపోర్టులతో పాటు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్ క్యాంపు ద్వారా సుమారు 72 మందికి పరీక్షలు నిర్వహించి నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మొబైల్ కౌన్సిలర్ కె.ఆర్ సురేష్ ఎల్టి హేమంత్, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 44 లక్షల 80 వేల నిధులతో సమ్మర్ కార్యాచరణ ప్రణాళిక

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు 44 లక్షల 80 వేల నిధులతో సమ్మర్ కార్యా చరణ ప్రణాళిక తయారు చేశామని ఉంగుటూరు ఎంపీపీ గంట శ్రీలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం తాగునీరు సమస్యపై సమీక్ష సమావేశం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్పంచ్లతో వేసవిలో తాగునీరు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు. ఇప్పటికే మండల పరిషత్ నిధుల నుంచి 37 లక్షల 30 వేలు తో ఫిల్టర్ మీడియా, నీటి నిర్వహణ నిమిత్తం ఖర్చు చేయడం జరిగిందని ఎంపీపీ శ్రీ లక్ష్మీ తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లా డుతూ అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా మంచినీరు చెరువులను నీరు నింపుకోవాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన కోరారు పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, ఈవోపీఆర్డి చంద్రశేఖర్, మండలంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గర్భిణులు ఆరోగ్యకరమైన పౌష్టి కాహార ంతో పాటు ఎప్పటికప్పుడు ఆరోగ్య నియమాలు పాటించడం ద్వారా సహజ ప్రసవం జరుగుతుందని సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శైలజ అన్నారు. స్థానిక సీహెచ్సీలో గురువారం గర్భిణులు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భందాల్చిన మహిళలు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవటమే కాకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు సూచనల మేరకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకూ సీజేరియన్ లేకుండా సహజ ప్రసవం జరిగేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డా హారిక మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ లోన్ల అర్హుల జాబితాను వెంటనే బ్యాంకులకు పంపాలి

ఎంపీడీఓలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు రుణాల కోసం వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, కాపు కార్పొరేషన్ ద్వారా యువత చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను రుణాల మంజూరు కోసం వెంటనే బ్యాంకులకు పంపాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎంపిడిఓలను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం ఎంపిడిఓ లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాల నిమిత్తం వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారు, కాపు కార్పొరేషన్, తదితర పథకాల ద్వారా జిల్లాలో 30 వేల 436 మంది యువత మార్చి , 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అందిన దరఖాస్తులను బ్యాంకర్ల తో కలిసి పరిశీలించి, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు అర్హులైన వారి జాబితాను వెంటనే బ్యాం కర్లకు పంపి రుణాలు మంజూరయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. బ్యాంకర్ల నుండి వెంటనే రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుని, స్వయం ఉపాధి యూనిట్లను లబ్ధిదారులు ఏర్పాటుచేసుకునేలా వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రుణాల మంజూరులో బ్యాంకర్ల నుండి ఏమైనా సమస్య ఏర్పడితే వెంటనే ఎల్డిఎమ్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బిసి. కార్పొరేషన్ ఈడీ పుష్పలత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి నాగరాణి, డిపిఓ అనురాధ, ఎల్డిఎమ్ నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

- అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి 50 కేజీలు రైస్,
- 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన
- వైసీపీ నేత ముదునూరి మురళి రాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని ఓమ్మంగి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మొగిలి పెదసత్తిబాబు, మొగిలి కృష్ణ కుటుంబాలను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు పరామర్శించి ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాము అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయామని మురళి రాజు వద్ద బాధితులు బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురళి రాజు విలేకరులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగి వారం రోజులు గడుస్తున్న బాధిత కుటుంబాలను ఏ ప్రభుత్వ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని మురళి రాజు తెలియజేశారు. బాధితులకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బాధిత కుటుంబాలకు 50 కేజీలు రైస్, 20 వేల రూపాయలు ఆర్థిక సాయం మురళి రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట గంగబాబు, గొల్లపల్లి రాజబాబు, ముమ్మిడి వీరబాబు, మిత్తన వీరబాబు, దారా నూకరాజు, ఓమ్మి గంగరాజు, గంట లచ్చిబాబు, నార్లంక వెంకన్నబాబు, గంట చిట్టిబాబు, తోలేటి శేఖర్, గంట బుజ్జిబాబు, ముదునూరి సీతారామరాజు, కోలా తాతబాబు జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, దోమలంక బాబి, కోన బాల్జి, గోనగాని రామకృష్ణ, కోలా సూరిబాబు, నల్ల వెంకటేష్, దాడి పుత్రయ్య, మల్రి సుబ్బారావు, యళ్ళ ఏసు, జువ్వల మునలయ్య, తోట భాస్కర్, బేతన శామ్యూల్ పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతి పై శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల ఏలేశ్వరం పట్టణంలోని పాస్టర్ ఫెలోషిప్, సెయింట్ ఫాల్స్ లూథరన్ చర్చ్ మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో గురువారం శాంతియుత ర్యాలీ చేపట్టారు. తొలుత తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, జరిగిన ఘటనపై ప్రభుత్వం న్యాయవిచారణ చేపట్టాలన్నారు. ప్రవీణ్ పగడాల మృతిని రోజు రోజుకు పలు రకాలుగా సామాజిక మాధ్యమాలలో చూపిస్తున్నారని, అలా చూపించడం వల్ల క్రైస్తవులు మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. సెయింట్ జాన్స్ లూథరన్, పట్టణ మండల అధ్యక్షులు, కే ప్రశాంత్ కుమార్, కే సుదర్శన్ డేవిడ్ రాజ్,కే రవికుమార్, ఎం సుజాత, ఎం త్రిమూర్తులు, కుంపట్ల పాల్ ప్రసాద్, జే రాజు, కే మోహన్ రావు, సిఆర్, పట్టణ మండల పాస్టర్స్, సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ, జన సేనలు ముస్లింలకు వ్యతిరేకమైన చట్టాన్ని సమర్థించడం దారుణం

విశాలాంధ్ర-నరసరావుపేట: పార్ల మెంట్లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు అనేది రాజ్యాంగ విరుద్ధమైన బిల్లు అని, రాజ్యాంగం లోనిఆర్టికల్ 14 ,25,26 లను ఉల్లంఘించి ఈ బిల్లును ప్రవేశ పెట్టారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సవరణ వల్ల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉందని ,ముస్లిం సమాజం యావత్తు ఆందోళనలో ఉన్నారని వెల్లడించారు. వక్ఫ్ బోర్డులో ఉన్న తొమ్మిది లక్ష ఎకరాల ఆస్తులు ఈ నిబంధన వల్ల అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం నెలకొందని వెల్లడించారు.ముస్లిం సోదరుల హక్కులు కాల రాయకూడదని , ఇటువంటి మతపరమైన బిల్లులు సవరణ చేసేటప్పుడు ముస్లిం సోదరులను చర్చలకు పిలవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో షేక్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఖాజావలి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు 'కౌడా' నిధులు విడుదల చేయాలి

ఎమ్మెల్యే నానాజీకి వినతి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలకు ఇంటి ప్లానుల మంజూరులో పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయడానికి కృషి చేయాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీకి రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక గుడారి గుంట ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో గ్రామ పంచాయతీలే ఇంటి ప్లానును మంజూరు చేసి లబ్ధిదారుల నుండి నేరుగా తగిన రుసుంలను వసూలు చేసేవని అన్నారు. లే అవుట్లు, అపార్ట్మెంట్లు ప్లాన్లను డిటిపిసి మంజూరు చేసే సమయంలో కూడా పంచాయతీలకు అన్ని రకాల రుసుంలు వసూలు అయ్యేవని దీంతో గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుండేవని అన్నారు. తదనంతరం ఏర్పడిన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మంజూరు చేస్తున్న ఇంటి ప్లానులో 300 చదరపు మీటర్ల లోపు ఉన్న వాటికి లబ్ధిదారుడు ఆయా రేషియోలలో అటు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి ఇటు గ్రామపంచాయతీకి రుసుంలు చెల్లిస్తున్నారని అన్నారు. 300 చదరపు మీటర్లు దాటిన వాటి ప్లాన్ల మంజూరులో రుసుంల మొత్తం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వసూలు చేస్తుందని అన్నారు. దీంట్లో గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన రేషియోను విడుదల చేయడం లేదని అన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గ్రామపంచాయతీలలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి కేటాయించకుండా ఎక్కడెక్కడో ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామాలలో నిధులు లేక పంచాయతీలు కనీస వసతులు కల్పించలేని దుస్థితి నెలకొందని వినతి పత్రంలో అడబాల పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిధుల విడుదలకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నానాజీ హామీని ఇచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-సీతానగరం : నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం. మండలంలో గల మిర్తిపాడు సబ్ స్టేషన్ 33/11కేవి లో మెయింటెనెన్స్ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 12 గంటల నుండి 12 గంటల వరకూ విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుంది అని రాజమహేంద్రవరం ఏ పి ఈ పి డి సి ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ బాబు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న మిర్తిపాడు, ఉండేశ్వరపురం, బొబ్బిలంక, ములకల్లంక గ్రామాలతో పాటు వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునని తెలిపారు. వినియోగదారులు అందరూ గమనించి డిపార్ట్ మెంట్ వారికి సహకరించాలని కోరారు.

ఏలేరు కాలువలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృతి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండల పరిధిలోని పెద్దనాపల్లి గ్రామం వద్ద ఏలేరు కాలువలో బుధవారం సాయంత్రం స్నానానికి దిగి ప్రమాదవశాత్తు కాలుజారి దేవర జీవన్ కుమార్(19), మొల్లి వీర వెంకట దుర్గా ఎలియాస్ తరుణ్(19) నీటిలో మునిగిపోయి మృతి చెందినట్లు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపారు. మృతుల బంధువులు, పోలీసులు అందించిన వివరాల ప్రకారం జగ్గంపేట గ్రామానికి చెందిన దేవర జీవన్ కుమార్, మొల్లి వీర వెంకట దుర్గాతో కలిసి మొత్తం ఏడుగురు వీరందరూ తాపీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. తాపీ పని అనంతరం జగ్గంపేట నుంచి బయలుదేరి పెద్దనాపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఏలూరు కాలువలో దిగి స్నానం చేయుచుండగా ప్రమాదవశాత్తు దేవర జీవన్ కుమారు, మొల్లి వీర వెంకట దుర్గా ఎలియాస్ తరుణ్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినట్లుగా తరుణ్ తండ్రి అయిన మొల్లి రాంబాబు ఏలేశ్వరం పోలీసులకు బుధవారం రాత్రి రిపోర్టు ఇవ్వగా ఏలేశ్వరం ఎస్ఐ కేసు నమోదు చేసి చనిపోయిన ఇరువురిని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మిగిలిన ఐదుగురు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఈమెకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు తెలిపారు.